VISALAANDHRA, VIJAYAWADA -4 Phone 376 • • • Regd No. H-203

విశాలాంధ్ర

701909

సంపుటి 14 సంచిక 314] విజయవాడ • 1-2-1965 సోమవారం [4 పేజీలు 8 పై.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 : 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 : 65	2 90

భూసారం తగ్గిపోవడంవల్ల ఏటా దేశానికి 760 కోట్లు నష్టం

బిలాసపూర్, జనవరి 31

భూములకు బలం పెట్టకుండా పంటలు పండిస్తూ వున్నందువల్ల ఏటా భూసారం తగ్గిపోతూ వుందనీ. ఈ నష్టాన్ని రూపాయల్లో లెక్కగడితే ఇది 760 కోట్లకు పైబడి వుంటుందని కేంద్ర ఆహార ఉపమంత్రి శ్రీ డి. ఆర్. దావన్ నేడిక్కడ వెల్లడించారు.

నెల్లూరుజిల్లాలో బంజరు సాగుదార్ల ఆందోళనకు విజయం

చెరువు లోతట్టు భూములపై పెనాల్టీలతో కొన్నింటిరద్దు; మరికొన్ని తగ్గింపు

కలుజూమట్టంపైగల భూములకు పట్టాలు మంజూరు చేయగలమని మంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విశేషకర్త)

నెల్లూరు, జనవరి 31

నెల్లూరు జిల్లాలో నెల్లూరు, కోవూరు తాలూకాల్లోని చెరువు పోరంబోకుల్లో సాగుచేస్తున్న బంజరు సాగులపై ప్రభుత్వం విధించిన విపరీతమైన పెనాల్టీలు, సాగుదార్ల ఆందోళన ఫలితంగా తగ్గించబడినవి. రెవిన్యూమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి చెరువుకట్టు మట్టం పైభాగాల్లోని సాగు భూములకు పెనాల్టీలు పూర్తిగా రద్దు చేస్తామని ఆ భూములను సాగుదార్ల పేర పట్టాలకిస్తామని ప్రకటించారు. జనవరి 27న నెల్లూరువచ్చిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు, కట్టుమట్టము నకు లోపల వున్న సాగులకుగూడా ఎకరం ఒకటికి వంద మొదలు నాల్గు వందలవరకూ విధించియున్న పెనాల్టీలను నలభై రూపాయలకు మించకుండా తగ్గిస్తూ ఉత్తర్వు చేశారు.

ప్రభుత్వం 419 జీ.వో.ను జారీచేసి, తద్వారా బంజరు సాగులపై ఎకరం 1 కి వంద మొదలు నాల్గు వందల రూపాయల వరకూ పెనాల్టీలను విధించింది. ఈ విపరీత పెనాల్టీలను 419 జీ. వో. ను రద్దు చేయాలనీ, బంజరు సాగు లన్నిటికీ అనుమతి యివ్వాలనీ, రాష్ట్రవ్యాప్తంగానూ, ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలోనూ బంజరు సాగుదార్లు పెద్ద ఎత్తున కదలి ఆందోళన చేశారు. కమ్యూనిస్టుపార్టీ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యాన జరుగుతున్న ఉద్యమాలూ, మంత్రులు నెల్లూరు వచ్చినప్పుడూ వేలాది బంజరు సాగుదార్లు రాయబారాలు వెళ్ళి అర్జీలు యిచ్చారు.

విరెన్యూమంత్రి వుత్తరువు మేరకు కట్టుమట్టం పైభాగాల్లోని భూములకు పెనాల్టీలు రద్దుచేయబడి పట్టాలిచ్చు అవకాశం కలిగివచ్చిన లేక, కట్టు మట్టమునకు దిగువన సాగు చేస్తున్న దాదాపు పద్నాలుగువేల కుటుంబాలకు ఈ పెనాల్టీలతో తొలగలేదు. పెనాల్టీలు కట్టలేదని పంటలన్నీ పొలాల్లోనే జప్తుచేసి కోతలు నిరోధించారు. కొన్ని చెరువుల్లో కట్లు మట్టంవరకూ నీళ్ళపెట్టి పంటలు నీళ్ళ పాలుచేశారు. జప్తుచేసిన పైర్లు కోసినారని కొన్నిచోట్ల అరెస్టులుచేశారు. కేసులుపెట్టారు ఇన్ని హింసలు చేసినా సాగుదార్లు పెనాల్టీలు చెల్లించలేదు. జనవరి 27 న ముఖ్యమంత్రి నెల్లూరు వచ్చినసందర్భంలో జిల్లా కమ్యూనిస్టు సమితి, వ్యవసాయకార్మికసంఘం, రైతుసంఘాల తరఫున ఈ అన్యాయాన్నీ తెల్పుతూ వాటి నివారణకు తక్షణం చర్యలు తీసుకోవాలనీ, జప్తు వుత్తరువులు రద్దుచేసి పైర్లు కోతలకు అనుమతించాలనీ కోరారు. తగు చర్యలు తీసుకోబడతాయని ఆయన హామీనంచేసి సానుభూతి చర్యలు తీసుకొన్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం ఈ నెల 7 న రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘాలతో చర్చించి తగిన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించింది.

రాజాజీగారి రెండు నాలుకలు

మోహన్‌లాల్ సక్సేనా విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 31

ఇటీవల తమిళనాడు హిందీ వ్యతిరేక సభలో శ్రీ రాజగోపాలాచారి ప్రారంభోపన్యాసాన్ని ప్రస్తావిస్తూ, ఒకనాడు గాంధీ సహకరులైన ఆయన ఆడుగుజాడల్లో నడవించిన వ్యక్తి హిందీ వ్యతిరేక ఉద్యమానికి తమిళనాడ్‌లో నాయకత్వం వహించటం విచారకరమైన విషయమని కేంద్ర మాజీ పునరావాస శాఖామంత్రి శ్రీ మోహన్ లాల్ సక్సేనా పేర్కొన్నట్లు అన్నారు.

శ్రీ సక్సేనా పత్రికా ప్రకటన కానిస్తూ, రాజాజీ 40 సంవత్సరాల క్రితం తనకుతానుగా దక్షిణాదిలో హిందీ భాషను వ్యాపింపజేయటాన్ని బలపరచారని అన్నారు.

దక్షిణ భారత హిందీప్రచారసభప్రారంభించిన 'హిందీ - ఇంగ్లీషు స్వయ బోధిని' లో ముందు మాట వ్రాస్తూ, రాజకీయంగానూ, సాంస్కృతికంగానూ, వ్యాపార దృష్టితోనూ చూచినప్పుడు దక్షిణాది ప్రజలు హిందీభాషను నేర్చుకోవటం చాలా అవసరం, అని పేర్కొన్నట్లు శ్రీ సక్సేనా వెల్లడించారు.

శ్రీ రాజగోపాలాచారి అవ్యక్తకాని ముందు మాట వ్రాస్తూ ఇంకా ఏదంగా పేర్కొన్నారని (శ్రీ సక్సేనా తెల్పారు) ప్రజా పాలనను వాస్తవం చేసేందుకు, దేశభాష అత్యధికులుమాట్లాడేదిగా, అర్థం చేసుకోబానికి వీలైనదిగా వుండాలి, హిందీ కేంద్రప్రభుత్వ భాషగా వుండాలి. శాసన సభల్లోనూ, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలో జరగాలి"

"మనకోసం ఇంగ్లీషును భారత ప్రజలందరి మీద రుద్దటం సాధ్యం కాదు. అలాచేస్తే భారతదేశంలోని ప్రజా వ్రతి నిధులపై ప్రజలకు వుండే పెత్తనం బలహీన పడుతుంది."

శ్రీ రాజగోపాలాచారి తిరుచ్చిలో ప్రసంగిస్తూ జనవరి 26 నుండి హిందీని అధికార భాషగా చేయటానికి ప్రభుత్వం నిర్ణయించటం ద్వారా, దేశాన్ని రెండుముక్కలుగాకాక, 15 దేశాలుగా చేయటానికి తయారయిందని అన్నారు. డి. యం. కె. కార్యకర్తలు చేసినట్లు రాజ్యాంగదగ్ధంలో 17 నవరణను తగులబెట్టడంకాక సముద్రంలో త్రోయాలని అన్నారు.

తమ ప్రయోజనాలు, దేశప్రయోజనాల దృష్ట్యా ఏమార్గం సరియైనదో దక్షిణ రాష్ట్రాల ప్రజలు నిర్ణయించుకోవాలని శ్రీ సక్సేనా అన్నారు.

నాలుగో ప్రణాళిక - కార్మిక విధానం

సలహా సంఘం నియామకం

న్యూఢిల్లీ, జనవరి 30

నాలుగో పంచవర్ష ప్రణాళికలో అనుసరించదగు కార్మిక విధానాన్ని రూపొందించేందుకు ప్రణాళికాసంఘసభ్యులు శ్రీ వి. కె. ఆర్. వి. రావు అధ్యక్షతన ఒక సలహా సంఘాన్ని నియమించినట్లు తెలుస్తుంది.

యజమానుల ప్రతినిధులూ, కార్మిక సంఘాల ప్రతినిధులూ మొత్తం 28 మందితోపాటు, ప్రభుత్వరంగ పరిశ్రమల తరఫున నామినేట్ చేయబడే అయిదుగురు సభ్యులు, ప్రతి రాష్ట్రప్రభుత్వానికి ఒక్కొక్క ప్రతినిధి చొప్పున ఈ సంఘంలో వుంటారు.

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిరేన్ రాజీనామా

కేంద్రమంత్రివర్గ ఉపసంఘం నివేదిక ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 30

రాష్ట్ర పరిపాలనారంగంలో కొన్ని అవక తవకలు జరిగాయని కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం పేర్కొన్నందున ఒరిస్సా ముఖ్య మంత్రి శ్రీ బిరేన్‌మిత్రా తన పదవికి నేడు రాజీనామా యిచ్చారు.

తన రాజీనామా నిర్ణయాన్ని శ్రీ మిత్రా ప్రధాని శాస్త్రికి తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో శ్రీ మిత్రా తన రాజీనామాను లాంఛనంగా రాష్ట్ర గవర్నర్‌కు అందజేశారు.

మిత్రా తీసుకున్న ఈ నిర్ణయాన్ని ప్రధాని శాస్త్రి ఈ రోజు తన మంత్రివర్గ సహచరులకు తెలిపారు.

ఒరిస్సా మాజీముఖ్యమంత్రి బిజూ పట్నాయక్, ముఖ్యమంత్రి బిరేన్ మిత్రాలపై వచ్చిన అవినీతి ఆరోపణలను గురించి పరిశీలించిన ఉపసంఘం, వారిరువురు తమ పదవుల్ని ఉపయోగించుకుని వ్యక్తిగతంగా లాభం పొందారనటానికి ఆధారాలు లేవనీ. అయితే కొన్ని విషయాలలో అవకతవకలు జరిగాయనీ పేర్కొన్నది.

రాష్ట్ర ప్రణాళికాసంఘం అధ్యక్ష పదవికి బిజూ పట్నాయక్ ఇదివరకే రాజీనామా యిచ్చారు. అలాగే అధికార కమిటీలనుండి కూడా వైదొలిగారు.

మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయాన్ని శ్రీమతి ఇందిరాగాంధీ, పట్నాయక్‌లు యిద్దరూ అంగీకరించలేదు. అయితే ప్రభుత్వ ప్రయోజనాలదృష్ట్యా రాజీనామా ఇవ్వడానికి మిత్రా అంగీకరించినట్లు ఆయన ముఖాన రంజిల్లుతున్నారు.

మిత్రాస్థానంలో నూతన నాయకుని ఎన్నికకు త్వరలో ఒరిస్సా శాసనసభాపార్టీ సమావేశం జరుగుతుంది.

మిత్రా తన రాజీనామను గవర్నర్‌కు అందచేసిన తదుపరి సమావేశం తేదీని నిర్ణయిస్తారు.

మిత్రా, పట్నాయక్‌లపై ఇంకా ఏమైనా దర్యాప్తు తీసుకోవాలా? లేదా అనే విషయమై ఏ నిర్ణయం జరగలేదు. ఈ విషయంలో ఏ నిర్ణయం జరిగినా అది రాజకీయ స్థాయిలోనే వుంటుందని తెలుస్తున్నది.

కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నివేదికను గానీ, కేంద్ర పరిశోధక శాఖ రిపోర్టునుగానీ ప్రకటించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేనట్లు తెలుస్తున్నది.

ఒరిస్సా మంత్రివర్గ సభ్యులయిన నీలమణి రౌత్‌రాయ్, యస్. త్రిపాఠీ గార్లమీద వచ్చిన ఆరోపణల గురించికూడా మంత్రివర్గ ఉపసంఘం విచారించుతుంది. మిత్రా రాజీనామాతో అసలు రాష్ట్ర మంత్రివర్గమే రద్దవుతుంది గనుక వీరు రాజీనామా యిచ్చే సమస్య ఉత్పన్నం కాలేదు.

పట్నాయక్, బిరేన్‌మిత్రాలపై కొన్ని నిర్దిష్ట ఆరోపణలు చేస్తూ శ్రీ లోక్ నాథ్ మిశ్రా నాయకత్వాన 63 గురు సంతకాలతో ఒక ప్రతినిధివర్గం రాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఒక మెమోరాండం అందజేసింది.

సంతకాలు చేసినవారిలో నల్గురు పార్లమెంటు సభ్యులు, 22 మంది ఒరిస్సా రాష్ట్ర శాసనసభ్యులు, మిగిలినవారిలో ప్రముఖ న్యాయవాదులు, మున్సిపల్‌కౌన్సిలర్లు వున్నారు.

ఈ సమర్పించిన మెమొరాండంలో మిత్రా, పట్నాయక్‌లు అవినీతికి, అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు.

తాము చేసిన ఆరోపణల దర్యాప్తుకు ఒక విచారణ కమిషన్‌ను నియమించవలసిందని వారు రాష్ట్రపతిని అభ్యర్థించారు.

మెమోరాండంలో పేర్కొన్న అంశాలపై దర్యాప్తు జరపవలసిందిగా కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు శాఖను కోరింది. ఆ శాఖ 250 పేజీలు గల ఒక నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర మంత్రి మండలి ఉప సంఘం ప్రస్తుత నిర్ణయానికి వచ్చింది.

కేంద్ర మంత్రిమండలి ఉప సంఘానికి శ్రీ నందా అధ్యక్షులు.

ఈ ఉపసంఘంలో శ్రీయుతులు టి. టి. కృష్ణమాచారి, అశోక్‌సేన్, యమ్. పి. బాగ్లా, వై. బి. చవాన్, యన్. సంజీవరెడ్డి, స్వరణ్ సింగ్‌లు సభ్యులు.

శ్రీ బిరేన్‌మిత్రా రాజీనామా చేయడానికి నిర్ణయించారనే వార్త ఒరిస్సా ప్రభుత్వ వర్గాలలో ఆశ్చర్యం కొలవలేదు. శ్రీ బిరేన్‌మిత్రా తాను రాజీనామాచేయనున్నట్లుతోటి మంత్రులకు తెలియ చేశారని తెలుస్తున్నది.

ఆయన నేడు ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునితో కొంతసేపు సంభాషించారు.

ఒరిస్సా గవర్నరు డా. పి. యస్. కోస్లా రేపు ఢిల్లీకి బయలుదేరనున్నారు. శ్రీ బిరేన్ మిత్రా రాజీనామా కారణంగా ఆయన తన ప్రయాణంవాయిదావేసుకొంటారేమో తెలియదు.

శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నుండి వర్తమానం అందుకొనే మిత్రా తన రాజీనామా లేఖను గవర్నరుకు అందజేస్తారని తెలుస్తున్నది.

కోసిగిన్ హనోయ్ ప్రయాణం

మాస్కో, జనవరి 31

సోవియట్ ప్రధానికొసగిన్ నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం త్వరలో ఉత్తర వియత్నామ్‌ను సందర్శించనున్నట్లు టాస్ వార్తా సంస్థ ప్రకటించింది

ఆ ప్రతినిధి వర్గం ఉత్తర వియత్నామ్ ప్రభుత్వం ఆహ్వానంపై వెళుతున్నారని 'టాస్' వివరించింది.

అమెరికా వర్గాల వాఖ్య

వాషింగ్టన్, జనవరి 31

సోవియట్ ప్రధాని కోసిగిన్ త్వరలో ఉత్తరవియత్నామ్ సందర్శించడానికి అధికతర రాజకీయ ప్రాధాన్యతవున్నట్టు ఇక్కడి అమెరికన్ ప్రభుత్వవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

భారత్‌లో నేపాల్ విదేశాంగ మంత్రి పర్యటన

శాస్త్రి, స్వరణ్‌సింగ్‌లతో చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 30

భారత దేశంలో పర్యటిస్తున్న నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి బిస్ట్ స్వదేశానికి తిరిగివెళ్ళిపోయేముందుగా, భారత-నేపాల్ దేశాల సంయుక్త ప్రకటన వెలువడవచ్చునని భావించబడుతున్నది.

భారత విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ఆహ్వానాన్ని పురస్కరించి నేపాల్ విదేశాంగమంత్రి భారతదేశంలో అధికారయాత్రగా పర్యటించేందుకు గత సోమవారం ఇక్కడకు వచ్చారు. ఆయన పర్యటన ఫిబ్రవరి 3 తో ముగుస్తుంది.

నేపాల్ విదేశాంగమంత్రి అంతర్జాతీయ పరిస్థితిపైనా, భారత - నేపాల్ దేశాల సహాయ, సహకారాలమీదా ప్రధాని శాస్త్రితో విదేశీవ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తోనూ చర్చలు జరిపారు.

భారతదేశం నేపాల్‌కుచేసే సహాయానికి సంబంధించిన విషయాలపై ప్రధానంగాచర్చలు సాగినట్లు నేడిక్కడ అధికారవర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతం అమలులోవున్న సహాయ పథకానికి 1966తో కాలపరిమితి ముగుస్తుందని, ఈ పథకాన్ని పొడిగించటం జరుగుతుందని అధికారులు చెప్పారు.

రాష్ట్రమంతటా ఆంధ్రబ్యాంకు ఆఫీసర్ల పని నిలుపుదల

అదనపు కరువుభత్యం తదితర కోర్కెల సాధనకై

హైదరాబాద్, జనవరి 30

కరువుభత్యం పెంచాలని, చీఫ్ అక్కౌంటెంట్ శ్రీ ఎస్. ఆర్ రావును కాలపరిమితి పూర్తికాకుండానే రిటైర్ చేయటం అక్రమమని బ్యాంకు ఆఫీసర్ల సంఘంతో మేనేజిమెంటు సంప్రదింపులు జరపాలని తదితరడిమాండ్లసాధనకుమద్రాసు, హైద్రాబాద్, విజయవాడ గుంటూరు, మచిలీపట్నం, కాకినాడ, విశాఖపట్నం తదితర నగరాలలో ఆంధ్ర బ్యాంకు ఆఫీసర్ల సంఘం ఏలుపు నందుకుని ఆఫీసర్లంతా నేడు తమ పనిని నిలుపు చేశారు.

ఆఫీసర్ల సంఘాన్ని కలుపుకొని సంప్రదింపులు జరిపేందుకు కూడ బ్యాంకు మేనేజిమెంటు నిరాకరిస్తూంది.

ఆఫీసర్ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్. వి. సత్యనారాయణ విజయవాడలో విలేకరులతో ప్రారంభించారు.

హైదరాబాద్‌లోని ఆంధ్ర బ్యాంకు హెడ్డాఫీసులో పని చేసినవారు ఒక ఆఫీసర్‌ను తన స్థానాన్ని ఖాళీ చేయవలసిందిగా మేనేజిమెంటు కోరటంతో దానికి విరసనగా ఉద్యోగులంతా బ్యాంకునుండి వాకౌట్ చేశారు. ఆ ఆఫీసర్ ఆంధ్రబ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ఉపాధ్యక్షుడుకూడా.

ఇప్పటికి అందిన వార్తల ప్రకారం ఈ నిరసన ఉద్యమం అన్ని ప్రధాన కేంద్రాలలోను జయప్రదంగా జరిగింది. హైదరాబాద్, మద్రాసు, విజయవాడ, గుంటూరు, మచిలీపట్నం, కాకినాడ, విశాఖపట్నంలో ఇది నూటికి నూరుపాళ్ళు విజయవంతంగా జరిగింది.

విశాఖపట్నంలోని హెడ్డాఫీసు, మహారాణిపేట బ్రాంచి ఆఫీసు ఆఫీసర్లంతా ఈ ఆందోళనలో పాల్గొన్నారు.

కరువుభత్యంలో 6 శాతం పెంచాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

జనరల్ కార్యదర్శి యం. ఆర్. మహాపాత్రో నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

కాలికట్ జిల్లాలో 4, పాల్ఘాట్‌లో 3 ఎర్నాకులంలో 3, కొట్టాయంలో 2, త్రిచూర్‌లో 1, త్రివేంద్రంలో 1 బ్రాంచీలకు పోటీచేస్తున్నారని ఆయన చెప్పారు.

అధికంగా లాభాలు ఉత్పత్తి చేసేందుకు ఎగుమతిని అభివృద్ధి చేసేందుకు పథకాలను రూపొందించేందుకు 6 గురు సభ్యులతో ఒక నిపుణుల సంఘాన్ని ప్రభుత్వంనియమించింది.

కోజ్లోవ్ మృతి

మాస్కో, జనవరి 29

సోవియట్ యూనియన్ మాజీ డిప్యూటీ ప్రధాన మంత్రి కోజ్లోవ్ నేడు మృతి చెందారు. కోజ్లోవ్ వయస్సు 56 సంవత్సరాలు.

1963 నవంబరులో ఆయనకు పక్షవాతం వచ్చింది. అప్పటినుంచీ ఆయన ప్రభుత్వ కార్యకలాపాలలోనూ, పార్టీ కార్యకలాపాలలోనూ కూడా పాల్గొనలేక పోయారు. గత నవంబరులో ఆయన స్థానంలో మరొకరిని పార్టీ ప్రెసీడియం సభ్యుడుగా ఎన్నుకోవడం జరిగింది.

అమెరికా, బెల్జియం సేనలు కాంగో నుండి వెళ్లిపోవాలి

తనంతట కాంగో సంక్షోభం పరిష్కారం కాదని విప్లవ నాయకుడు గెబెన్యే ప్రకటన

అల్జీర్స్, జనవరి 30

కాంగోనుండి అమెరికా, బెల్జియం సామ్రాజ్య యుద్ధ బలాలు, శ్వేతజాతికి చెందిన ఇతర కిరాయి సేనలు వైదొలగనిదే కాంగో సంక్షోభం పరిష్కారం కాదని విప్లవ నాయకుడు క్రిస్టోఫ్ గెబెన్యే నేడిక్కడ పత్రికా గోష్ఠిలో స్పష్టం చేశారు.

కాంగో సంక్షోభ పరిష్కారానికి ఆయన ప్రతిపాదించిన ఆరుసూత్రాల పథకంలో ఇంకా క్రింది అంశాలున్నాయి.

షోంబే ప్రభుత్వం హామీ బందీలుగా వైశ్యులో అట్టిపెట్టిన గిజెంగా మొదలగునాయకులను తక్షణం విడుదలచేయాలి.

కాటంగాను కాంగోనుండి వేరుపరచడానికి అమెరికా, బెల్జియం ప్రభుత్వాలు పన్నుతున్న కుట్రలను గురించి విచారించడానికై కాంగోపై ఆఫ్రికా సమైక్యతాసంస్థ నియమించిన కమిషన్ తన ప్రతినిధులను వెంటనే కాటంగాకు పంపి చాలి.

కేరళలో కాంగ్రెస్ అభ్యర్థుల తుదిజాబితా

నిర్ణయంగాని వైనం

త్రివేంద్రం, జనవరి 30

కేరళ ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెస్ అభ్యర్థుల తుదిజాబితా యింకా పూర్తికాలేదు. బెంగళూరునుండి వచ్చేనెల 1 న కాంగ్రెస్ అధ్యక్షులు కామరాజ్ తిరిగి వచ్చిన తరువాత యీ జాబితాను ప్రకటిస్తారు. కామరాజ్ రేపు ఉదయం బెంగళూరువెళ్ళి ఫిబ్రవరి 1 న తిరిగి ఎర్నాకుళం వస్తారని. తరువాత అభ్యర్థుల జాబితాను ఎర్నాకుళంలో ప్రకటించవచ్చునని కాంగ్రెసు జనరలు సెక్రటరీ టి. మీనన్ పత్రికా విలేకరులతో చెప్పారు.

జాబితా దాదాపు పూర్తి అయినదని ఇంకా కొన్ని నియోజకవర్గాలలో అభ్యర్థులను నిర్ణయించడం జరుగుతున్నదని ఆయన తెలియచేశారు.

చైనాతో బురుండి తెగతెంపులు

పెకింగ్ జనవరి 30

తాము చైనాతో "తాత్కాలికంగా దౌత్య సంబంధాలుద్దుచేసుకొంటున్నా"మని బురుండి కాత్రవరాని జోసఫ్ బామినా పంపిన లేఖను బురుండి రాజధానిలోని చైనా దౌత్యకార్యాలయానికి అందజేయబడిందని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది. ఈ లేఖ అందజేసేముందు బురుండీ పోలీసులు చైనాదౌత్య కార్యాలయాన్ని చుట్టుముట్టి కాపాలావున్నారని కూడా నవచైనా వార్తాసంస్థ వెల్లడించింది.

ఇందువల్ల చైనా దౌత్యకార్యాలయంలోని ఉద్యోగులంతా కొద్దిరోజుల్లోనే స్వదేశంరావలసి వచ్చునని చైనా వార్తాసంస్థ వివరించింది.

14 మంది స్వతంత్ర పార్టీ అభ్యర్థులు

మద్రాసు, జనవరి 30

స్వతంత్రపార్టీ కేరళ ఎన్నికలలో 14 మందిని నిలబెడుతున్నదని స్వతంత్రపార్టీ జనరల్ కార్యదర్శి యం. ఆర్. మసానీ నేడిక్కడ పత్రికలవారితో చెప్పారు.

కాలికట్ జిల్లాలో 4, పాల్ఘాట్‌లో 3 ఎర్నాకులంలో 3, కొట్టాయంలో 2, త్రిచూర్‌లో 1, త్రివేంద్రంలో 1 సీట్లకు పోటీచేస్తున్నారని ఆయన చెప్పారు.

బ్యాంకులచే ఆఫీసర్ల సరాసరి నియామకం

అనుభవజ్ఞులైన సీనియరు ఉద్యోగులలో నిస్పృహ కలిగిస్తుందని శ్రీ రాజ్ బహదూర్ గౌడ్ హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 30

"బ్యాంకింగ్ పరిశ్రమలో అఫీసరు వుద్యోగాలకు సరాసరి ఎన్నుకోవడం వలన సీనియరు వుద్యోగులలో నిస్పృహ జనిస్తుంది. అంతేకాదు, కొత్తగా వచ్చే వీరు బ్యాంకు వ్యాపారానుభవంలో సీనియరు వుద్యోగులకు ఏ విధంగానూ దీటుగాడు". అని ప్రదేశ్ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ రాజ్ బహద్దూర్ గౌడ్ నేడిక్కడ అన్నారు.

జనవరి 28 న ఇల్లెందులో జరిగిన హైద్రాబాద్ స్టేట్‌బ్యాంకు వుద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ రాజ్ బహదూర్‌గౌడ్ ప్రసంగించారు. శ్రీ గౌడ్ ఆంధ్ర ప్రదేశ్ బ్యాంకు వుద్యోగుల ఫెడరేషను అధ్యక్షులు.

ఈ సమస్య బ్యాంకు వుద్యోగులకు ముఖ్యంగా రిజర్వుబ్యాంకు వుద్యోగులకు చాల ఆందోళన కలిగిస్తున్నదని చెపుతూ ఆయన ఇల్లా అన్నారు:

"జీతాలు పెంచే పద్ధతిలో యంత్రాలను ప్రవేశ పెట్ట నిర్వాలని బ్యాంకర్లుకోరుతున్నారు. కాని, యంత్రాల కోసం విదేశ ద్రవ్యం ఎంతో వినియోగపరచవలసి వుంటుంది. ఆ యంత్రాలను విదేశాలనుంచి తెప్పించుకోవాలి. అంతే కాదు, వానిని ప్రవేశ పెట్టడం వలన బ్యాంకింగు పరిశ్రమలోకి ఇక ముందు వుద్యోగుల్ని తీసుకోవడం ఆగిపోతుంది. అందువేత దేశం యీరకమైన ఈ కోరికను వ్యతిరేకించాలి."

బొమ్మంలోని హైదరాబాద్ స్టేట్‌బ్యాంకిభవనస్థంమీద నడుస్తున్నదనీ, దానికి కారణం కలపమీద అడ్వాన్సు లివ్వడమేననీ అన్నారు.

"బ్యాంకుకు తాకట్టువుంచి నకల పత్రమంగా చెదిపోయింది. దాని విలువ తగ్గింది. స్టేట్ బ్యాంకు తానుఇచ్చిన అడ్వాన్సులు వసూలు చేసుకోవడంలో కంట్రాక్టర్లు సాయపడాలి. ఇకముందు అడ్వాన్సు లివ్వడం వలన సహకారమివ్వాలి. ఆ శేగాని కలపమీద అడ్వాన్సులే ఇవ్వరాదని హైద్రాబాద్ స్టేట్‌బ్యాంకు నిర్ణయించడం కలప వ్యాపారానికి నష్టం కలిగిస్తుంది."

వీసాలు లేకుండానే రష్యా సందర్శనకు సౌకర్యం

మాస్కో, జనవరి 30

విదేశాల నుండి విహార నౌకల మీదగాని, ప్రత్యేక విమానాల్లోగాని సోవియట్ వందర నార్దం వచ్చే వారికి వీసాలు (ప్రవేశ అనుమతి పత్రాలు) ఇకముందు అవసరం లేదని సోవియట్ వార్తాసంస్థ టాస్ నేడిక్కడ ప్రకటించింది.

యస్.యస్.పి.నుండి తొలగుటకుపి.యస్.పి నాయకుల నిర్ణయం

వారణాసి జనవరి 30

ఏడుమాసాలక్రితం సోషలిస్టుపార్టీలో విలీనం అయిన ప్రజా సోషలిస్టుపార్టీ తిరిగి విడిపోవడానికి నేడు నిర్ణయించుకున్నది.

యస్ యస్. పి. లోని ప్రజా సోషలిస్టువర్గం ఈ విషయమై రేపు ఉదయం లాంఛనంగా ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తున్నది.

ప్రజాసోషలిస్టుపార్టీ, సోషలిస్టుపార్టీకలిసి 7 నెలల క్రితం సంయుక్త సోషలిస్టుపార్టీగా ఎలిచేయడానికి నిర్ణయించుకున్నాయి.

యస్. యస్. పి, సంస్థాపక మహాసభకూడా నేడిక్కడ ప్రారంభం అయ్యింది.

తొలి వార్త

వారణాసి, జనవరి 30

యస్ యస్. పి, లోని సోషలిస్టు ప్రజాసోషలిస్టు పార్టీల మధ్యగల విభేదాలు నిన్న సాయంకాలంనుండి ఇంకా ఎక్కువవుతున్నట్లు తెలుస్తున్నది.

తిరిగి యస్. యస్. పి. నుండి విడిపోయే విషయం గురించి పి. యస్. పి. నాయకులు ఈ రోజు జనాంతికంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

లోహియాను మహాసభకు ఆహ్వానించాలని సోషలిస్టు పార్టీ ఇంకా పట్టుబడుతున్నది.

ఉదయం 10 గంటలకు ప్రతినిధుల సమావేశం జరగవలసివున్న ఆ సమయానికి శ్రీ యస్. యస్. జోషి మినహా ఏ ఒక్క పి. యస్. పి. నాయకుడు అక్కడలేరు.

ప్రతినిధులకు బడ్జెటు ఇవ్వటం ఇంకా పూర్తికానందున ప్రతినిధుల సమావేశం పాయంత్రం 4 గంటలకు వాయిదా పడిందని యస్. యస్. జోషి అన్నారు.

పార్టీకార్యక్రమం, విధానాన్ని రూపొందించేందుకు నియమించిన ఉపసంఘం ఇ.కా తన పనిని పూర్తిచేయలేదు.

ఈరోజు ఉదయం జరగవలసిన ఉప సంఘం సమావేశానికి ఇరువర్గాల ప్రతినిధులు హాజరుకాలేదు. ఈ సమావేశం తిరిగి ఎప్పుడు జరుగుదుందో తెలియలేదు.

యస్. యస్. పి. తాత్కాలిక జాతీయ కమిటీలో వున్న 14 మంది పి. యస్. పి. సభ్యులలో 12 మంది యస్. యస్. పి. నుండి నిష్క్రమించాలనే నిర్ణయాన్ని ఆమోదించినట్లు తెలుస్తున్నది.

ఇంకా ఇలాంటి నిర్ణయానికి రాని ఇద్దరు సభ్యులు యస్. యస్. పి. పార్టీ అధ్యక్షుడు శ్రీ యస్. యం. జోషీ, కేరళ పి. యస్. పి. నాయకుడు శ్రీ దండ్రశేఖరన్. ప్రస్తుతం పార్టీ మహాసభకు శ్రీ జోషీ అధ్యక్షతవహిస్తున్నారు.

రేపు పి.యస్.పి. నాయకులు మహాసభలో చేయనున్న ప్రకటన, గత కొద్ది వారాలుగా యస్. యస్. పి. లోని రెండు విభాగాలమధ్య ఎలా విభేదాలు పెరుగుతూవచ్చాయో వివరిస్తుందనీ, సోషలిస్టు నాయకులు అనుసరిస్తున్న "వ్యక్తి పూజా విధానం" ప్రజాస్వామ్య సోషలిస్టు సిద్ధాంతానికి పూర్తిగా విరుద్ధమని స్పష్టం చేస్తుందనీ తెలుస్తున్నది.

మహాసభనుండి పి. యస్. పి. నాయకులు నిష్క్రమించిన తరువాత. వారణాసిలోనే మరొకచోట సమావేశమై తమవ్యక్త కార్యక్రమంపై చర్చలు జరపనున్నారట.

నేడు యస్. యస్. పి. ప్రతినిధుల సమావేశం ప్రారంభమయినప్పుడు వేదికపై శ్రీ ఎస్. ఎం. జోషీ, శ్రీ చంద్రశేఖరన్‌లు తప్ప మరే పి. యస్. పి. నాయకుడూ ఆసీనుండలేదు.

ప్రతినిధుల సమావేశానికి జరిగిన తాత్కాలిక జాతీయ కమిటీ సమావేశంలో కూడా పి. యస్. పి. నాయకు లెవ్వరూ పాల్గొనలేదు.

యస్. యస్. పి. విధానం పైన, కార్యాచరణ కార్యక్రమంపైన ముసాయిదా ప్రకటనను తయారుచేయడానికి జాతీయ కమిటీ నియమించిన ఉపసంఘ సమావేశంలో కూడ వీరెవ్వరు పాల్గొనలేదు.

నేడు మధ్యాహ్నం తరువాత జరిగిన ప్రతినిధుల సభలో ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ రాజ్ నారాయణ్ తన వివే

విశాలాంధ్ర

రాజమండ్రి వద్ద రైలు-రోడ్డు వంతెన

ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి విషయాలలో ప్రాంతీయ అసమానత్వాలను నిర్మూలిస్తామని, తమకు ప్రాంతీయ దురభిమానాలు లేవని కాంగ్రెస్ పరిపాలకులు పదేపదే ఎన్ని ఉపన్యాసాలు చెప్పినా ఆచరణ వచ్చేసరికి ఈ అసమానత్వాలను యథాతథంగా ఉంచడానికి, ప్రాంతీయ దురభిమానాలను మరింతగా ప్రదర్శించడానికే వారు తయారవుతున్నారు. అందుకు రాజమండ్రి రైలు-రోడ్డు వంతెన నిర్మాణమనుష్య సరికొత్త ఉదాహరణ.

మద్రాసు - వాల్తేరుల మధ్య రైలు మార్గాన్ని జంట మార్గంగా నిర్మించుతున్న సందర్భంలో కృష్ణ గోదావరి మన్నగు నదులపై జంట రైలు వంతెనల ఏర్పాటు రైల్వేశాఖ తలపెట్టింది. కృష్ణానదిపై రెండవ రైలు వంతెన నిర్మాణం సాగుతున్నది. ఇదిగాక రోడ్డు రెగ్యులేటరు వంతెన కూడా ఏర్పడటం వలన విజయవాడ - గుంటూరు నగరాలు జంట నగరాలుగా అభివృద్ధి చెందడానికి అవకాశం లభించడమే గాక హైదరాబాద్ - మద్రాసు, కలకత్తా - మద్రాసుల మధ్య పెద్ద జాతీయ రహదారి ఏర్పడింది.

ఇదే విధంగా గోదావరిపై రోడ్డు రెగ్యులేటర్ వంతెన నిర్మించవలసిన అవసరం ఉందని బహుకాలంగా ప్రజలు ఆందోళన చేస్తున్నారు. రాజమండ్రిలో కొందరు ఇందుకై నిరాహార దీక్షలుకూడా పాగించారు.

కృష్ణ ఆనకట్టకంటే ముందు నిర్మించిన గోదావరి ఆనకట్ట కాలపరిమితి తీరి పది సంవత్సరాలైంది ఆనకట్ట నీటలవారి ఎప్పుడు ఎట్టి విపత్తు జరుగుతుందోనని ప్రజలు ఆందోళన పడుతున్నారు. అందుచే దాదాపు 1½ లక్షల ఎకరాలకు నీరు అందించే ఆనకట్ట రక్షణకు, జాతీయ రహదారిగా వుపయోగించేందుకు ధవళేశ్వరం వద్దనే రోడ్డు రెగ్యులేటరు వంతెనను నిర్మించితే అత్యంత ప్రయోజనకరంగాఉండేది. కానిగోదావరిపై రెగ్యులేటరును రాజమండ్రికి ఎగువనుమారు 20 మైళ్ల దూరంలో పోలవరంవద్ద నిర్మించితే, విశాఖపట్నంవరకు కాలువ ద్వారా నీరు అందించ వీలవుతుందనీ, పెద్ద పారిశ్రామిక నగరంగా వెలయనున్న విశాఖపట్నానికి అదిఎంతో ఉపయోగపడుతుందనీ కేంద్రజలవిద్యుత్ శాఖామంత్రి డాక్టరు కె. ఎల్. రావుగారు సూచించడం, అందుపై సాంకేతిక ప్రవీణుల పరిశీలన జరుగుతూండటం విదితమే. ఈ మీమాంసలతో ఆనకట్టరక్షణకు సత్వరచర్యలు తీసుకొనే పని వెనుకబడి పోతున్నది.

ఇది ఇలా ఉండగా రాజమండ్రి వద్ద రైల్వేశాఖ తలపెట్టిన రెండో రైలు వంతెన నిర్మాణం మొదలైంది. రెగ్యులేటరు నిర్మించే విషయంలో స్థలనిర్ణయం ఇంకా కానందున ఈ రైలువంతెననురోడ్డు-రైలువంతెనగా నిర్మించాలని ఉభయ గోదావరిజిల్లా ప్రజానీకం, అన్ని రాజకీయపార్టీల వారు, ప్రజాసంస్థలు ప్రభుత్వాన్ని కోరాయి. ఆంధ్ర శాసనసభ ఈ కోర్కెను ఆమోదించి కేంద్రానికి తెలియజేసింది ఆంధ్ర ప్రభుత్వం కూడా కేంద్రప్రభుత్వాన్ని ఈ రైలు వంతెనను రోడ్డు రైలువంతెనగా మార్చి నిర్మించవలసిందనీ, అందుకు అదనంగా అయ్యే రు 2½ కోట్లలో తాను రు. 1 కోటిని భరించడానికి సంసిద్ధంగాఉన్నాననీ తెలియజేసింది. కేంద్రం ఇందుకు సముఖంగానే ఉన్నట్టు వార్తలువచ్చాయి. కాని తీరా వంతెన నిర్మాణానికి టెండర్లు పిలిచే సమయం వచ్చేసరికి ఈ వంతెనను రైలువంతెనగానే నిర్మించుతున్నారనీ, అందుకు అనువుగానే వంతెన స్తంభాల పునాదులు తీస్తున్నారనీ వెల్లడైంది.

యావదాంధ్ర ప్రజానీకం తరపున శాసనసభ, రాష్ట్ర ప్రభుత్వాలు కోరిన ఈ కోర్కెను గడ్డిపోచకంటే కనా కష్టంగా కేంద్ర ప్రభుత్వం త్రోసివేసింది. ఆంధ్రప్రజలకు ఇంతకంటె అవమానకరమైన విషయం ఏమీ ఉండబోదు.

దేశానికి ధాన్యాగారాలుగా ప్రసిద్ధికెక్కిన రెండు జిల్లాల మధ్య ఇంత కాలంగా రోడ్డు వంతెన సౌకర్యం లేక ఆజిల్లాలప్రజలు అనేక యిక్కట్లు పడుతున్నారు. వాణిజ్యాభివృద్ధికి ఎంతో ఆటంకం కలుగుతున్నది దేశంలోని ఒక ప్రధాన జాతీయ రహదారి సంవత్సరంలో 6 నెలలు మాత్రమే పనికి రావడం 7 నెలల పాటు, వాహనాలను నదిపై బోట్లమీద దాటించడం, జాతీయ రవాణాభివృద్ధికి ఎంత అవరోధంగా పరిణమించుతున్నదో చెరేచెప్పనవరంలేదు. ఎందుకంటె ఫిబ్రవరి - జూన్ నెలల మధ్య మాత్రమే ధవళేశ్వరం ఆనకట్ట రహదారిగా ఉపయోగపడుతూంది. మిగిలిన కాలాల్లో ఆనకట్టపై నీటి ప్రవాహం వలన రహదారిగా ఉపయోగపడదు

తూర్పు గోదావరిజిల్లా గన్నవరం వద్ద ఉన్న అక్విడక్టును 1944 లో పునర్నిర్మించినప్పుడు రోడ్డు రవాణాకు వీలుగా నిర్మించడంవలన ఆ జిల్లాలోని అమలాపురం, రాజోలు కొత్తపేట తాలూకాల మధ్య మాత్రమే రహదారి సౌకర్యం ఏర్పడింది.

ఉభయ గోదావరిజిల్లాల మధ్య రోడ్డు రవాణాకు, ఉపయోగపడుతున్న ఇండవల్లి, ఆలమూరు వంతెనలకు పునాది రాయిపడి రెండవ దశాబ్దం కావస్తున్నా మధ్యలోవచ్చిన అనేక అభ్యంతరాలవల్ల, ఇటీవల జరిగిన ప్రమాదంవల్ల, ఆ నిర్మాణం వెనుకబడ్డది. దానివే జాతీయ రహదారిగా చేయబూనుకుంటే దాదాపు 50 మైళ్లు చుట్టు తిరిగి రావలసి వుంటుంది కూడా.

అందుచేత ఉభయ గోదావరిజిల్లాల మధ్య ఉత్తర-దక్షిణ భారతదేశాల మధ్య రహదారికి, రాజమండ్రి వద్దనే రోడ్డు వంతెన నిర్మించడం అన్ని విధాలా శ్రేయోదాయకమైన విషయం.

ఈ విషయాన్నే గత డిసెంబరు 24 వ తేదీన ఆంధ్ర పార్లమెంటు సభ్యులు 29 మంది రక్షణశాఖ ఉపమంత్రి డాక్టరు డి. ఎస్. రాజుగారితో సహా ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి వద్దకు రాయదారం వెళ్ళి ఈ రైలు వంతెనను రోడ్డు - రైలు వంతెనగా మార్చవలసిందని మరోసారి కోరారు ప్రధాని శాస్త్రి ఈ విషయాన్ని పానుభూతితో పరిశీలిస్తానని చెప్పారు కూడా.

కాని ఈ వంతెన నిర్మాణానికి సైంధవుడిలా అడ్డు పడుతున్నది కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అని, ఈ రైలు వంతెనను రోడ్డు రైలువంతెనగా మార్చితే కాను రాజీనామా యివ్వడానికి కూడా సంసిద్ధమంటూ ఆయన బెదిరిస్తున్నారనీ ఈ నెల 24 వ తేదీన రాజమండ్రిలో జరిగిన పౌర మహాసభలో నేషనల్ డెమాక్రటిక్ పార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం బైటపెట్టారు

కేంద్రంలో అధికారంలో వున్న వారు జాతీయ పురోభివృద్ధినే లక్షించుతున్నారో లేక ప్రాంతీయ దురభిమానాలనే ప్రధానంగా చూస్తున్నారో బోధపడటంలేదు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి విషయంలో ఇప్పటికే అడుగడుగునా కేంద్రం దగా చేస్తున్నది. ఆంధ్రకు కేటాయించిన పరిశ్రమలన్నీ అటూఇటూతరలించుకుపోతున్నారు

రాజమండ్రి రోడ్డు-రైలువంతెనను కూడా అటువంటి ప్రాంతీయ దురభిమానాలకు బలిచేస్తే ఆంధ్రప్రజలు సహించరు.

అందుచే ప్రస్తుతం రైలువంతెన స్థంభాల నిర్మాణాన్ని నిలుపుజేయాలనీ, దానిని గోదావరిపై రైలు-రోడ్డు వంతెనగామార్చుతూ కేంద్రప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు యివ్వడం అవసరమనీ భావించుతున్నాం.

జకార్తాలో న్యూక్లియర్ రియాక్టరు నిర్మాణం

మాస్కో, జనవరి 30

ఇండొనీషియా రాజధాని జకార్తాలో సోవియట్ సాంకేతిక సహాయంతో నిర్మిస్తున్న న్యూక్లియర్ రియాక్టర్ నిర్మాణం మొదలు పెట్టబడినదని సోవియట్ వార్తా సంస్థ టాస్ నే దిక్కడ తెలియజేసింది.

కేరళలో వామపక్ష ఐక్యతకు అడ్డుతగిలినవారు ఎవరు?

వాస్తవ సమస్యలను వివరిస్తూ 'న్యూఏజ్' సంపాదకీయ వ్యాసం

కేరళలో త్వరలో జరుగనున్న ఎన్నికలలో వామ పక్షాలు ఐక్య సంఘటనగా ఏర్పడ లేకపోవటం దేశవ్యాప్తంగా ప్రజాతంత్ర వాదులకు తీరని ఆశాభంగం కల్గించింది. ఇది సహజం కేరళలోని రాజకీయ పరిస్థితిని ఏమాత్రం అర్థంచేసుకొన్న ఏ వ్యక్తికైనా ఒక విషయం స్పష్టం కాగలదు: సమగ్రమైన వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడితే, ఆ సంఘటన ఎన్నికలలో పూర్తి మెజారిటిని సంపాదించి, ఆ రాష్ట్రంలో అభ్యుదయకరమైన, పరిశుద్ధమైన, చిత్తశుద్ధి విలసితమైన పరిపాలనను నెలకొల్పవచ్చు

అలాంటి వామపక్ష ఎన్నికల విజయం ప్రభావం కేవలం కేరళకే పరిమితం కాదు; దాని ప్రభావం అసేతుహిమాచలం వ్యాపిస్తుంది, ప్రజాతంత్రశక్తులకు విశ్వాసాన్ని కలిగిస్తుంది, దేశాన్ని ముందుకు తీసుపోలేని జాతీయ ప్రజాతంత్ర సంఘటన నిర్మాణానికి అవరోహదకరం కాగలదు. కేరళలో వామపక్షాలకు విజయం సిద్ధిస్తే, దేశమంతటా 1967లో జరిగే ఎన్నికలకు సన్నద్ధమవుతున్న ప్రజాతంత్ర శక్తులకు ప్రోద్బలదాయకంగా వుంటుంది.

లజ్జాహీనంగా ఐక్య సంఘటన నుంచి వీలిపోయిన పోటీ కమ్యూనిస్టుపార్టీ మరొక సారి ఆలోచించుకొని, చేసిన తప్పుడుగునను సరిదిద్దుకొని, వామపక్ష ఐక్యసంఘటనలోకి తిరిగి రావలసిందిగా పోటీపార్టీకి ఐక్య సంఘటన, భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యదర్శి వర్గంచేసిన విజ్ఞప్తిని ప్రజాతంత్ర శక్తులు హృదయపూర్వకంగా బలపరుచుతున్నాయి.

ఈ విజ్ఞప్తిని పోటీ పార్టీవారు పాటిస్తారా? ఆఖరి క్షణంలోనైనా పోటీ కమ్యూనిస్టుపార్టీ సాధారణ కార్యకర్తలు తమ నాయకులపై వత్తిడి తెచ్చి విచ్ఛిన్నకరమైన, నియమరహితమైన వైఖరిని విడనాడేటట్టు చూడగలరని మనం మనసారా ఆశిస్తున్నాం. ఇది కేరళలో వామపక్ష ఐక్యతకు, వామపక్ష విజయానికి ఎంతో ఉపయుక్తం కాగలదు కమ్యూనిస్టు అని చెప్పుకొనేవారు ఎవరైనా ప్రాథమికంగా పాటించవలసిన సూత్రాలకు ఇది ఉపయోగకరంగా వుంటుంది.

నిజంగా నేడు కేరళలోని వాస్తవ సమస్యలు �ులివి:

ఆ వామపక్ష ఐక్య సంఘటనలోని ఒక పార్టీ పచ్చిమితవాద, మితవాద పక్షమైన ముస్లిం లీగ్‌తో కత్తు కలవడం అనుమతింద దగినదేనా ఒకవేళ అలాంటి పొత్తువల్ల వామపక్ష ఐక్య సంఘటనను అరడజను నియోజక వర్గాలలో (దీనికి మించిన అందనా ఎవరూ వేయడం లేదు) విజయాలు చేకూరితే మాత్రం ఇలాంటి ఎన్నికల పొత్తును, అవగాహనను అనుమతింద వచ్చునా ఇది అభ్యుదయకర ఉద్యమానికి ప్రయోజనకరమైన దేనా

ఆ కేవలం కాంగ్రెసును ఓడిందడమే వామపక్షఐక్యసంఘటన పరమావధికావచ్చునా? కాంగ్రెసును ఓడించిన పరిణామం పొందిన లాభం ప్రజాతంత్ర శక్తులకు సిద్ధించినా, అభివృద్ధి నిరోధక శక్తులకు సిద్ధించినా ఒకటేనా? లేక వామపక్ష ఐక్యసంఘటన ధ్యేయం ఇటు కాంగ్రెసుతోపాటు, అటు పచ్చి మితవాద, మితవాద శక్తులను కూడా ఓడించడం కానవసరంలేదా?

కేరళలో కాంగ్రెసు, పచ్చిమితవాద అభివృద్ధినిరోధక శక్తులవలెనే, ప్రజాతంత్ర పక్షం ఎన్నికల ఎత్తుగడలకు కూడా అవకాశవాదం, నిగ్రహిదిది సూత్రాలను అతిక్రమించడం ప్రాతిపదిక కావలసి దీనా లేక ప్రజాతంత్ర శక్తులు సుస్పష్టమైన, సూత్రబద్ధమైన ప్రణాళికను ప్రజలముందు వుంచి, ఆ ప్రణాళికను మాటలలోనే కాక ఆచరణలో సైతం అవలంబిస్తామని నిరూపించదవద్దా?

కేరళ ఎన్నికలను, వామపక్ష ఐక్య సంఘటనను గురించి ఆలోచించే సందర్భంలో, తీవ్రంగా పరిశీలించవలసిన సమస్య లివే. సమగ్రమైన వామపక్ష ఐక్య సంఘటన ఏర్పడక పోవడంవల్ల కల్గిన అశాభంగంలో పడి కొట్టుకుపోతూ, ఈ వాస్తవ సమస్యలను విస్మరించటం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

మితత్వాన్ని ప్రదర్శించడం అన్నది నిజమైన ప్రజాతంత్ర శక్తులన్నింటికీ అనుల్లంఘనీయమైన మూలసూత్రం కావాలి. ఏ సందర్భంలోనైనా సరే, ఎన్నికల ఎత్తుగడల పేరుతో తిరోదకా లివ్వకూడదు కాదని, ఈ సూత్రానికి ఇలా తిరోదకారి స్తే, దేశభవిష్యత్తుకు తీరని ప్రమాదం ఏర్పడుతుంది.

ముస్లిం లీగ్‌తో పోటీ కమ్యూనిస్టుపార్టీ జతకట్టడం దేనిని సూచిస్తున్నదీ పోటీ పార్టీనాయకులు పోటీచేసే కొన్ని నియోజక వర్గాలలో రాష్ట్రీయ ప్రయోజనాలను అణించి, ఆ పార్టీ నాయకులు అతి ముఖ్యమైన మౌలికసూత్రాలను పైకం వదులుకోవడానికి సిద్ధపడగలరని దీనిని బట్టి మరొకసారి రుజువు అవుతున్నది. వారు గొప్పగా దాటుకొనే, "విప్లవ" ఆశయానికి వారు అవలంబిస్తున్న ఈ ఆదరణకు సంబంధం లేదు.

ఈనాడు కేరళలో పోటీ కమ్యూనిస్టుపార్టీకి నాయకత్వం వహిస్తున్న ఇద్దరు, ముగురు పెద్ద మనుష్యులు పోటీచేసే నియోజక వర్గాలలో లీగుకు గల ఓటర్లను లెక్కించుకొంటూ, తాము గెలుపొందాలన్న వాంఛకుపైకి బుద్ధితో ప్రవర్తిస్తున్న వచ్చి అవకాశవాదపు తప్ప యిది మరొకటి కాదు.

ముస్లింలీగ్‌తో పొత్తు అనేది ఒక వైపు మొగగల కత్తి కాదన్న సంగతి గుర్తించాలి. ఈ పొత్తువల్ల తన ఓట్లతో పోటీ కమ్యూనిస్టుపార్టీ కొద్ది సీట్లను పొందితే పొందవచ్చు అయితే, అంతకంటే అధికంగా పోటీ కమ్యూనిస్టుపార్టీ తో దాటుతో ముస్లింలీగ్ లాభం పొందుతుంది లీగ్ తన స్వశక్తితో గెల్చుకొనే స్థానాలకంటే ఎక్కువ స్థానాలను గెల్చుకొంటుంది

లీగ్ విజయాలు ప్రజాతంత్ర ఉద్యమానికి సహాయకరం కాగలవా? సహాయకరం కాకపోగా, కానవసరలో లీగ్‌గూపు గణనీయంగా వుంటే, కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మొత్తం రాష్ట్రాన్ని తన చేతిలో కీలుబొమ్మలాగా ఆడించే ప్రమాదం వుంది.

ముస్లింలీగ్‌సాత్ర ఎలాంటిదో కేరళప్రజలకు బాగా తెలుసు. అది అభివృద్ధి నిరోధకత్వ మతతత్వపక్షం కావడం మాత్రమే కాక, అది ఆదినుంచీ మూసంస్కరణ లన్నింటిని తీవ్రంగా ప్రతిఘటిస్తూ వస్తున్నది. 1957-59 మధ్యకాలంలో కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని వ్యతిరేకంగా సాగించబడిన "విముక్తి పోరాటం"లో లీగ్ కీలక పాత్ర వహించింది

కాంగ్రెసు మంత్రివర్గాన్ని తొలగించి, పచ్చి మితవాద అభివృద్ధి నిరోధక మంత్రివర్గం ఏర్పాటుకు తోడ్పడుటవల్ల ప్రజలకు జరిగే మేలు ఏమీ లేదు. పెనంలోనుంచి పొయ్యిలోపడిన తందమవుతుంది. తిరుగుబాటు కాంగ్రెసుతో ముస్లింలీగ్ సుస్పష్టమైన ఎన్నికల ఒప్పందానికి ఇప్పటికే వచ్చింది. కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ శక్తిగా ఈ కూటమి తయారవుతున్నది.

తిరుగుబాటు కాంగ్రెస్ అంటే ఎలాంటిది? 'కేరళకే సుతారితనం మూతా, కమ్యూనిస్టు వ్యతిరేక విముక్తి పోరాట రథసారథి. నాయర్ తర్వాతినేత మన్నాత్ పద్మనాభన్ ల తోడ్పాటుతో, అభివృద్ధి నిరోధక మతతత్వ, మతతత్వ శక్తులన్నీ కలిసి, తిరుగుబాటు కాంగ్రెసుగా ఏర్పడాయి.

తిరుగుబాటు కాంగ్రెసో బ్రహ్మ ముడివేసి కొన్ని ముస్లింలీగ్‌తో పోటీ కమ్యూనిస్టుపార్టీ పొత్తులుపెట్టుకున్నది. లీగ్‌కు తోడ్పడం అంటే తిరుగుబాటు కాంగ్రెసుకుకూడా సహాయ పడడమే అవుతుంది.

ఇలాంటి అవకాశవాద పొత్తువల్ల కేరళ ప్రజాస్వామిక శక్తులు వ్యక్తంచేస్తున్న తీవ్ర ప్రతికూలాభిప్రాయాన్ని గమనించిన పోటీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఇప్పుడు తాముకూడా కొన్ని నియోజక వర్గాలలో లీగ్‌తో "పోరాటాలం" అంటూ ప్రకటనలు చేస్తున్నారు.

ఇంతకు మించిన పచ్చిమోసం, వంచన మరొకటి వుండబోదు. కొన్ని నియోజక వర్గాలలో "ఫ్రండ్లీ" అభ్యర్థులను నిలబెట్టడం నిజానికి పోటీపార్టీని ముస్లింలీగ్ స్వయంగా కోరింది. ఆ కోర్కెను అనుసరించి, పోటీ పార్టీ కొన్నిస్థానాలలో లీగ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా తన అభ్యర్థులను నిలబెట్టి, లీగ్ వ్యతిరేక ఓటును చీల్చడంద్వారా, లీగ్ విజయానికోద్పడబోతున్నది.

కేరళలో సుస్థిరమైన, అభ్యుదయకరమైన మంత్రివర్గాన్ని ఏర్పరచాలంటే, కాంగ్రెసుతో పాటు మితవాద అభివృద్ధి నిరోధక తిరుగుబాటు కాంగ్రెసు-ముస్లింలీగ్ కూటమిని కూడా ఓడించడం తప్పనిసరి.

నిజమైన వామపక్ష ఐక్యసంఘటన (కమ్యూనిస్టుపార్టీ, పోటీ కమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, అభ్యుదయకరమైన ఇండిపెండెంట్లతో ఏర్పడే ఐక్యసంఘటన సంయుక్త సోషలిస్టుపార్టీతో ఎన్నికల సర్దుబాటు చేసుకొంటే) తనంతటతానే అత్యధిక స్థానాలను గెల్చుకొన గలదని. ముస్లింలీగ్‌తో ఎన్నికల "సర్దుబాట్లు" చేసుకొన వలసిన అగత్యం దానికెంత మాత్రంలేదని కేరళలోని రాజకీయ పరిణామాలంతా ఏకగ్రీవంగా అభిప్రాయ పడుతున్నారు.

అయినప్పుడు పోటీ కమ్యూనిస్టుపార్టీ వామపక్ష ఐక్య సంఘటనను ఎందుకు బద్దలు కొట్టింది? ఐక్య సంఘటన నుంచి అది ఎందుకు నిష్క్రమించింది? లీగ్‌ను ఎందుకు కౌగలించుకొంటున్నది?

ఈ ప్రశ్నలకు కేరళ ప్రజలు యిస్తున్న సమాధానాలు పోటీ కమ్యూనిస్టుపార్టీ ఐక్య సంఘటననుంచి ఎందుకు నిష్క్రమించిందంటే-

పోటీపార్టీ 'పరమావధి'

కాంగ్రెసును ఓడిందడమే 'పరమావధి' అని పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు పైకి చెబుతున్నప్పటికీ నిజానికి ఆంతర్యంలో వారు వ్యక్తిగతంగా తాము కొద్ది స్థానాలను సంపాదించు కోవడాన్ని మాత్రమే పరమావధిగా పెట్టుకొన్నారు

భారత కమ్యూనిస్టుపార్టీ పట్ల వారిలో కనీ, ద్వేషం ఎంతగా పెరిగిపోయాయంటే, చివరకు దెయ్యాలతోకలిసి అయినాసరే, కమ్యూనిస్టు పార్టీపై పోరాడి దాని బలాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించడమే వారి పరమావధిఅయింది.

కమ్యూనిస్టు సూత్రాలన్నింటికీ వారు తిలోదకాలిచ్చారు నిగ్గు విడియం విడిచేసి మతతత్వశక్తులతో చేతులు కలపడానికైనా సిద్ధమవుతున్నారు.

వారు తమ గుప్త వ్యతిరేక విధానాన్ని గుడ్డెద్దు చేలోపడటం, అనుసరిస్తూ, కేవలం కాంగ్రెసును మాత్రమే శత్రువుగా చూస్తూ, కాంగ్రెసు వెనుకగల మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను చూడలేక పోతున్నారు

పోటీ కమ్యూనిస్టుపార్టీ నాయకులు విచ్ఛిన్నకర మార్గాన్ని చేపట్టడానికి పైన పేర్కొన్నవన్నీ కారణాలు కావచ్చు; లేదా వాటిలో కొన్నే కారణంకావచ్చు: ఏది ఏమైనప్పటికీ వారు తమ పొరపాటును సరిదిద్దుకొనడానికి సమయం యింకా మించిపోలేదు. ఐక్యసంఘటనలోకి తిరిగి రావడానికి తరుణం యింకా మించిపోలేదు వామపక్షాల ఐక్యసంఘటనతో ఎన్నికల సర్దుబాట్లు అయినా చేసుకోవచ్చు.

భారత కమ్యూనిస్టు పార్టీకి, పోటీ కమ్యూనిస్టు పార్టీకి అనేక సమస్యలపై విధానాల విషయంలో మౌలికమైన విభేదాలు వున్నాయి నిజమే, అయినా అంతమాత్రంచేత, ఇప్పుడు, ఎన్నికల పోరాటంలోను, తరువాత వామపక్ష ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనలోను, చేతులు కలుపడానికి ఆ విభేదాలు అవరోధం కానక్కర లేదు. ఎన్నికలపోరాటంలో విధిగా పాటించవలసిన ఏకైక నిబంధన ఏమిటంటే కాంగ్రెసు పాటు, మితవాద అభివృద్ధి నిరోధక తిరుగుబాటు కాంగ్రెసు - లీగ్ కూటమినికూడా ఓడించాలన్న సూత్రాన్ని మాత్రం విస్మరించరాదు.

వామపక్ష విజయానికి యీ నిబంధనను పాటించడం తప్పనిసరి. ఈ నిబంధనను వదులుకొంటే, వామపక్ష విజయానికే హాని వాటిల్లుతుంది.

["న్యూ ఏజ్" సంపాదకీయం]

కేరళలో గత ఎన్నికల ఫలితాలు తెలిపేదేమిటి?

మితవాద, మతవాద శక్తులతో పొత్తు అవసరం లేకుండానే కాంగ్రెసును చిత్తుగా ఓడించవచ్చు

(ప్రత్యేక విలేకరి)

తిరువనంతపురం, జనవరి 28

కేరళలో కమ్యూనిస్టుపార్టీ, పోటీకమ్యూనిస్టుపార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, ప్రగతి కాంక్షలైన ఇండిపెండెంట్లు కలిస్తే, ఇటు కాంగ్రెసును అటు ముస్లింలీగ్ - తిరుగుబాటు కాంగ్రెసును కూడా చిత్తుగా ఓడించ వచ్చునని తన ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఎవరికైనా బోధపడగలదు.

1960లో కేరళలో జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులకు మొత్తం పోలైన ఓటులో 31.14 శాతం ఓట్లు లభించాయి. కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థులకు వచ్చిన ఓటుసుమారా కలుపుకొంటే అప్పుడు పార్టీకి లభించిన ఓట్లు 44 శాతం వరకు వుండి, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ ఓటింగ్ బలం మూడు నుంచి 4 శాతం వరకు వుండి, దీనికితోడు అభ్యుదయకరమైన ఇండిపెండెంట్లనుకూడా ఐక్య సంఘటనలో కలుపుకొని వచ్చినట్లయితే ఐక్య సంఘటనకు ఏదో ఓట్లు యాభై శాతానికి మించుతుంది.

ఈ సందర్భంలోనే మరొక విషయాన్ని గుర్తుంచుకోవాలి. 1960 లో కమ్యూనిస్టుపార్టీని ఓడించడానికి ఐక్యమయిన కాంగ్రెసు, ముస్లిం లీగ్, ప్రజాసోషలిస్టు పార్టీలు మూడు విడిగాపోయి, వేర్వేరుగా ఎన్నికలలో పోటీచేస్తున్నట్లయితే వామపక్ష ఐక్యసంఘటన మరింత శక్తివంతమైనదిగా అయ్యేదనే విషయం అందరికీ తెలిసిన విషయమే.

పోతే 1960 లో కేరళలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ ముస్లింలీగు, ప్రజా సో. పార్టీలు మూడు ఐక్యసంఘటనగా ఏర్పడి కమ్యూనిస్టుపార్టీతో పోరాడినప్పుడు ఎన్నికల ఫలితాల వివరాలు యివి:

1960 ఎన్నికల ఫలితాలు

పార్టీ	పోటీచేసిన స్థానాలు	గెల్చిన స్థానాలు	ఓట్లు	శాతం
కమ్యూనిస్టుపార్టీ	108	29	31,71,732	39.14
కాంగ్రెసు	80	63	27,88,556	34 42
ప్ర. సో పార్టీ	33	20	11,40 028	14 14
ముస్లిం లీగ్	12	11	4,01,925	4 96
జనసంఘం	3	0	5 277	0.07
ఇండిపెండెంట్లు	76	6	5,89,559	7.27

కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన ఇండిపెండెంట్లకు పడిన ఓటునుకూడా కలుపుకొంటే, పార్టీ ఓటింగ్ బలం 44 శాతం వుంది.

1960 తరువాత కాంగ్రెసు, ముస్లిం లీగ్ మూడా ప్రజలలో దాదా బలిమీ పడ్డాయి. ముస్లిం లీగ్ ప్రజాసీకంలో గణనీయమైన భాగం వామపక్షం వైపు మొగడం జరిగింది. ఇక కాంగ్రెసు ప్రజలలో ఎంతగా అప్రతిష్ఠపాలు అయిందీ వేరే చెప్పనవసరంలేదు. ఈ పరిస్థితిలో జరుగుతున్న ఎన్నికలలో వామపక్ష ఐక్యసంఘటన ఏర్పడితే దానికి అవలీలగా అఖండ విజయం చేకూరుతుందని వేరే చెప్పాలా?

1952 ఎన్నికలు

అప్పటికి మద్రాసు జిల్లాలో భాగంగావున్న మలబారుజిల్లాలోని 81 శాసనసభ స్థానాలలోను కమ్యూనిస్టుపార్టీ 9 స్థానాలను, తిరువాన్కూడు కొచ్చిన్ శాసనసభలో 105 స్థానాలలోను 30 స్థానాలను గెల్చుకొన్నది.

1957 ఎన్నికలు

కేరళరాష్ట్రం ఏర్పడిన పిమ్మట, 1957 లో జరిగిన జనరల్ ఎన్నికల ఫలితాల వివరాలు యివి:

పార్టీ	పోటీ చేసిన స్థానాలు	గెల్చిన స్థానాలు	ఓట్లు	శాతం
కాంగ్రెసు	124	43	22 10 202	37.5
కమ్యూనిస్టుపార్టీ	126	65	23,78,022	40.4
ప్రజాసోషలిస్టుపార్టీ	62	9	6,28,251	10.7
రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ	25	0	1,88,453	3,2
ముస్లిం లీగ్	15	8	2,75 623	4 7

ఈ ఎన్నికలలో ప్ర. సో. పార్టీ, లీగ్ ఎన్నికల ఒప్పందం తుడుచుకొన్నవి.

1957 ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ శాసన సభలో పూర్తి మెజారిటీ సంపాదించడం, మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడం, కమ్యూనిస్టు మంత్రి తర్వాతి నూ కూలదోయడానికి కాంగ్రెసు, ముస్లింలీగు, నాయర్ సర్వీసుసంఘం, ప్ర. సో. పార్టీ అంతా కలసి 'విముక్తిపోరాటం' సాగించడం, కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రివర్గ చేత బలరంతంగారద్దుచేయించడం- ఇదంతా అందరికీ తెలిసిన విషయమే.

పోతే 1960 లో కేరళలో జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెస్ ముస్లింలీగు, ప్ర.సో. పార్టీలు మూడు ఐక్యసంఘటనగా ఏర్పడి కమ్యూనిస్టుపార్టీతో పోరాడినప్పుడు ఎన్నికల ఫలితాల వివరాలు యివి:

కేరళ ఎన్నికల రంగం;

మితవాద కూటమి ఎన్నికల ప్రచారం

కొట్టాయంలో పెద్ద ఎత్తున ప్రారంభం

కొట్టాయం, జనవరి 31

కేరళ ఎన్నికల రంగంలో మొట్ట మొదటగా మితవాద, మతవాద కూటమి తన ఎన్నికల ప్రచారాన్ని నేడు పెద్ద ఎత్తున ప్రారంభించింది

ఇంతవరకు ఎన్నికల ప్రచారాన్ని మిగతా పక్షాలేవీ ఇలా పెద్దఎత్తున ప్రారంభించలేదు.

తిరుగుబాటు కాంగ్రెసు-ముస్లిం-లీగ్‌కూటమి తరపున నేడిక్కడ పెద్ద ఉరేగింపు జరిపారు. తిరుగుబాటు కాంగ్రెసు, ముస్లింలీగ్ జెండాలతో మలబార్‌జిల్లా లనుంచి కూడా ఇక్కడకు కారులలో, లారీలలో ప్రదర్శకులు వచ్చారు. అలంకరింపబడిన కారులు, లారీలు అనేకం ఉరేగింపులో పాల్గొన్నాయి.

కొట్టాయమునకు 20 మైళ్ళదూరంలో వున్న కేరళ మాజీ హోంమంత్రి సి. టి. బాకో సమాధిదగ్గర ఒక జ్యోతిని వెలిగించి, దానిని ఇక్కడకు ప్రత్యేకఅర్బాటాలతో తీసుకొన్నారు.

ఊరేగింపు అనంతరం ఇక్కడ మున్సిపల్ మైదానంలో జరిగిన బహిరంగసభలో తిరుగుబాటు కాంగ్రెసు-ముస్లింలీగు కూటమి ఎన్నికల ప్రచారానికి వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేక, లోగడ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలద్రోసే ఉద్యమానికి సారథ్యం వహించిన నాయర్‌కులతత్వ అభినేత మన్నాత్ పద్మనాభన్ ప్రారంభోత్సవం జరిపారు

వచ్చే ఎన్నికలలో కమ్యూనిస్టులకు వేసే ప్రతి ఓటు వి దు వ యోగమై పోతుందని, కరో వ్యవసాయ, విద్యుత్, రోడ్లఅభివృద్ధి ప్రత్యేకంగా చూడాలని, ఆ పోరోత్పత్తి ఎక్కువ చేయా

నాగభూమిలో వారంరోజులు అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధివర్గపర్యటన

కోహిమా, జనవరి 29

నాగారాష్ట్ర పరిస్థితిని స్వయంగా పరిశీలించేందుకై అఖిలపక్ష పార్లమెంటరీ ప్రతినిధివర్గం ఫిబ్రవరి 5 నుండి వారంరోజులపాటు నాగభూమిలో పర్యటించనున్నది. ప్రతినిధివర్గం రాష్ట్రంలోని మూడు జిల్లాలలోని ముఖ్యప్రాంతాలను సందర్శిస్తారు. వీరు మోటారు కారుల్లోను, హెలికాప్టర్లలోను ప్రయాణం చేస్తారు.

ప్రతినిధివర్గ సభ్యులు ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ, ప్రొఫెసర్ రంగా, శ్రీయుతులు హేందా దువా, రుబే. అన్సార్ హర్వానీ, ఆర్. టాటా, ఎ. పి. జైన్, మసానీ, శ్రీమతి రేణూచక్రవర్తి-వీరంతా లోక్‌సభ సభ్యులు. వీరుకాక రాజ్యసభ సభ్యులైన విద్దు, శ్రీయుతులు ఉందర్‌శేఖర్ శుక్లాల్ భార్గవ, ఏంజలోర్, ఆర్. యస్ ఖండేకర్.

చేనేత, మరమగ్గాల రంగాలు

పరస్పర సహకారంతో మన గలుగుతాయని శ్రీ షావివరణ

న్యూఢిల్లీ, జనవరి 30

చేనేతరంగం, మరమగ్గాలరంగం పరస్పర సహకారంతో, ఒకదాని పురోగతిని మరొకటి మన గలుగుతాయని కేంద్ర వాణిజ్య శాఖామంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ పక్కాణించారు.

చేనేత రంగానికి ఎట్టి నష్టం కలుగకుండా దాని సహకారంతోనే చేనేత కార్మికుల అభివృద్ధికి దోహదం కలిగించేందుకు మరమగ్గాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని, అందుకు ప్రభుత్వం సహాయం చేస్తుందని తెలిపారు.

అఖిలభారత కాటన్ పవర్ లూమ్ అసోసియేషన్ సమావేశానికి శ్రీ మనుభాయ్‌షా నేడిక్కడ ప్రారంభోత్సవం జరిపారు. భారత స్మాల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్స్ ఫెడరేషన్ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది

ఈ సమావేశంలో శ్రీ మనూభాయ్ షా ప్రసంగిస్తూ చేనేత, మరమగ్గాల గురించి పైవిధంగా వివరించారు.

కాటన్ చేనేత పరిశ్రమల రక్షణకు పార్యమైనంత ఎక్కువ రక్షణ కల్పించటానికి నిర్మాణయుతమైన దర్యాప్తు తీసుకోబడ్డాయని, అందుచేత ప్రస్తుతం ఆవరిశ్రమలలో పనిచేసే వారికి ఎటువంటి నిరుద్యోగ భయము వుండదని అన్నారు.

ఒక క్రమ పద్ధతి ప్రకారం మరమగ్గాల పరిశ్రమను అభివృద్ధి పరిచేందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సహకరించాలని కోరారు.

సహకార రంగంలోగల నూలు, నేత, మరమగ్గాలు తదితర ఫ్యాక్టరీలకు సహాయం చేయటకు ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

అశోక్ మెహతా పవర్‌లూమ్స్ కమిటీ చేసిన సిఫార్సులను కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు మొత్తంమీద అంగీకరించాయని, ఆ సిఫార్సులను అమలు జరిపేందుకుగాను ఒక కార్యక్రమాన్ని రూపొందించడమే ఇక మిగిలి వుందని అన్నారు.

మెహతా కమిటీ చేసిన సిఫార్సులలో ప్రధానమైనవి ఈ రూపొందించే కార్యక్రమం క్రింద అమలు జరుపబడతాయని చెప్పారు.

భారత దేశమందు పాకిస్తాన్ విడిపోయే నాటికి 290 పెక్స్‌పైల్ మిల్లులు దేశంలో వున్నాయని, 1964 నాటికి అది 522 వరకు పెరిగాయని తెలిపారు.

మరమగ్గాల పెరుగుదలను వ్యతిరేకిస్తూ శ్రీ కోటయ్య ప్రకటన

విజయవాడ, జనవరి 29

సహకార రంగంలోగాని, దానికి చెందనగాని మరికొన్ని మరమగ్గాలను నెలకొల్పటం వల్ల దేశంలోగల 30 లక్షల మగ్గాలపై పని చేస్తున్న రెండుకోట్లమంది చేనేత కార్మికుల ప్రయోజనాలు పూర్తిగా దెబ్బతినగలవని ఆంధ్రప్రదేశ్ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేడిక్కడ ఒక ప్రకటనలో అన్నారు.

నిన్న పత్రికలలో వెలువడిన ప్రభుత్వ ఉపసంఘం సిఫార్సులపై శ్రీ ప్రగడ కోటయ్య వ్యాఖ్యానిస్తూ పైవిధంగా అన్నారు.

దేశంలో అడుగుజాడల మరమగ్గాలను నెలకొల్పుటకు అనుమతించినందువల్ల చేనేత మగ్గాలు అంతరిస్తాయని, అటువంటి పరిస్థితిలో చేనేత రంగానికి సంవత్సరానికి 300 కోట్ల గజాల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్ణయిస్తూ ఉపసంఘం చేసిన సిఫార్సు చేనేత కార్మికుల కళ్ళు తుడవటానికి చేసిందే తప్ప వేరుకాదని తమ ప్రకటనలో శ్రీ కోటయ్య వివరించారు.

చేనేత రంగానికి సంబంధించి అనుసరించవలసిన విధానాలపై ప్రభుత్వ ఉపసంఘం చేసిన సిఫార్సులను, మరమగ్గాల దర్యాప్తు కమిటీ చేసిన సూచనలను కేంద్ర ప్రభుత్వం అమలు జరిపిన పక్షంలో చేనేత పరిశ్రమలో తీవ్రమైన నిరుద్యోగాన్ని సృష్టించడం జరుగుతుందని హెచ్చరించారు.

చిలకలూరిపేటలో కలరా: ముగ్గురి మృతి

చిలకలూరిపేట, జనవరి 30

చిలకలూరిపేటలో కలరా వ్యాధి తగిలి ఇద్దరు స్త్రీలు ఒక పురుషుడు తనిపోయినారు. దాదాపు 25 మందికి వ్యాధి తగిలి అస్పత్రిలో చేరినారు. పట్టణములో ఎక్కువమందికి ఇంజక్షన్లు చేసినారు. తదితర ఆరోగ్య రక్షణచర్యలు తీసుకోబడినవి.

డెహ్రాడూన్ వద్ద నెహ్రూ పేరిట పట్టణ నిర్మాణం

డెహ్రాడూన్, జనవరి 30

కీర్తిశేషులైన జవహర్‌లాల్ నెహ్రూ పేర ఇక్కడ హరిద్వార్ రోడ్‌పైన ఒక పట్టణాన్ని నిర్మించబోతున్నారు.

దీన్ని ఇక్కడ జరిగిన పత్రికావిలేకరుల సమావేశంలో జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎ. పి. దీక్షిత్ ఈ విషయాన్ని తెలియజేశారు.

ఈ పట్టణాన్ని సూట ఇరవై అయిదు ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తారని, ఇందుకు 15 లక్షల రూపాయలను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. దీనికి 'నెహ్రూ నగర్' అని నామకరణం చేస్తారని అన్నారు.

నెహ్రూ తన చివరి రోజులలో కొద్ది రోజులను ఇక్కడ గడిపారు.

ద. ఆఫ్రికాలో ఒక్క సంవత్సరంలో 1095 మందిడిటెన్షన్

కేప్‌టౌన్, జనవరి 30

1963 జనవరి 30 వ తేదీనుండి 1964 జనవరి 11 వ తేదీవరకు అమలులోవున్న "90 రోజుల డిటెన్షన్ చట్టంక్రింద" దక్షిణ ఫ్రికాలో వెర్వోర్డ్ ప్రభుత్వం 1095 మందిని నిర్బంధించి జైళ్ళలో పెట్టింది.

దక్షిణాఫ్రికా హోం మంత్రి జాన్‌జార్ వార్‌స్టల్ నేడీ విషయాన్ని పార్లమెంటులో తెలిపారు.

కమ్యూనిస్టు ఉద్యమాన్ని అణచివేసేందుకు కన్ 1963 జనవరిలో వెర్వోర్డ్ ప్రభుత్వం అంతకుముందునుండీ ఉన్న క్రిమినల్ లా చట్టాన్ని సవరించి ఈ నిబంధనను అందులో చేర్చింది.

స్వగ్రామంలో చర్చిల్‌కు అంత్యక్రియలు

లండన్, జనవరి 30

రెండవ ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ ప్రధానిగా వుండి ప్రపంచ ఖ్యాతి చెందిన ఎన్‌స్టన్ చర్చిల్‌కు ఆయన స్వగ్రామంలో నేడు సాయంత్రం అంత్యక్రియలు జరిగాయి. లండన్ నుండి ఆయన భౌతిక కాయాన్ని నేడిక్కడికి తెచ్చారు.

సంప్రదాయం ప్రకారం భవన సందర్శంలో ఆయన సతి, కుటుంబ సభ్యులు తప్ప మరెవ్వరులేరు.

చర్చిల్ అంత్యక్రియల్లో పాల్గొనడానికి వచ్చిన డీగాల్, జనరల్ జనెన్ హోవర్, మార్షల్ కొనేవ్, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రధానులు మొదలగు వారికి ఎలిజిబెత్ రాణి రాజు ప్రసాదంలో నేడు విందు ఏర్పాటు చేసింది.

వెల్లింగ్‌డన్ విల్సన్ రోజుల తరువాత, చక్రవర్తుల అంత్యక్రియలు మినహాయిస్తే, ఇంత గొప్పగా ఎవరికీ అంత్యక్రియలు జరగలేదని బోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది.

3 లక్షల మందిచే కడసారి దర్శనం

లండన్, జనవరి 30

గొప్ప రాజకీయ వేత్తగా ప్రపంచంలో గణుతికెక్కిన సర్ విన్‌స్టన్ చర్చిల్ భౌతిక కాయానికి సర్వరాజ లాంఛనాలతోను అంత్యక్రియలు జరపడానికి వన్నాహాలు పూర్తయ్యాయి.

గతరాత్రి తరలకు చర్చిల్ భౌతిక కాయాన్ని కడసారిగా దర్శించి పోయినవారి సంఖ్య మూడు లక్షలకు సమీపించింది.

చర్చిల్ భౌతిక దేహాన్ని కడసారి దర్శించిన వారిలో (బిటిషు కామన్స్) సభ సభ్యులు, మంత్రులు, (బిటిషు రాణి వంశీకులు, నెదర్లాండ్ రాణి జూలియానా, నార్వే, గ్రీస్, డెన్మార్క్ దేశాల రాజులు వున్నారు.

ఇరాన్‌లో సైనిక ఉద్యోగుల ఉరి

టెహరాన్, జనవరి 30

ఇరాన్ సైనిక కాల్పులదళం యిద్దరు సైనిక కోర్టోగులను యింకొక లారెంట్ అపీసరును ఉరితీశారు. వీరు నేరస్తులుగా గూఢచారిశాఖ కోర్టు తీర్పు యిచ్చింది.

బక్షిపై వచ్చిన అవినీతి ఆరోపణల పరిశీలనకు కమిషన్ నియామకం

ప్రజా ప్రయోజనాలదృష్ట్యా ఈ చర్య తీసుకున్నామని కాశ్మీర్ ప్రభుత్వం ప్రకటన

జమ్మూ, జనవరి 30

కాశ్మీర్ మాజీప్రధాని బక్షిగులాం మహ్మద్‌పై వచ్చిన అవినీతి ఆరోపణల విచారణకు కాశ్మీర్ ప్రభుత్వం నేడు ఏకసభ్య విచారణ కమిషన్‌ను నియమించింది.

పదవీ విరమణ చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ యస్. రాజగోల అయ్యంగార్ ఈ విచారణ జరుపుతారు.

ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బక్షిపై వచ్చిన అవినీతి ఆరోపణలను పరిశీలించడం అవసరమని కాశ్మీర్ ప్రభుత్వం భావించిందని ఈ ఉత్తరువులో వెలువడిన అధికార ప్రకటన తెలుపుతోంది.

విచారణ ఆరు నెలల్లో పూర్తవుతుందని ప్రభుత్వం ప్రకటించింది.

బక్షిపైనా, ఆయన బంధువులమీదా మొత్తం 38 నిర్దిష్ట ఆరోపణలు చేయబడినాయి. ఈ ఆరోపణల గురించేకాక అవసరమనుకుంటే వీటికి సంబంధించిన ఇతరఅంశాలను గురించి కూడా ఈకమిషన్ విచారించుతుందనిప్రభుత్వం తెలిసింది.

'1962 ప్రభుత్వ విచారణదర్యాప్తు"నిబంధన ప్రకారం ఈ కమిషన్ పని చేస్తుందనికూడా ప్రభుత్వం పేర్కొన్నది.

బక్షిపై వచ్చిన ఆరోపణలనుబట్టి, ఆయన, ఆయన కుటుంబసభ్యులు, ఇతర సమీపబంధువులు, ప్రభుత్వంలో బక్షి, ఆయన కుటుంబ సభ్యులకు గల అధికార పదవులను దుర్వినియోగం చేసి కోటి యాభై లక్షలరూపాయల వరకు అక్రమంగా ఆర్జించారు.

విచారణకు రానున్న 38 ఆరోపణలలో 30 ఆరోపణలు అధికారపదవుల దుర్వినియోగాన్నుద్దేశించి ఇతరుల భూములను ప్రభుత్వ భూములను సంపాదించిన ఉదంతాలకు సంబంధించినవి.

శ్రీ బక్షి జాతీయ రక్షణ నిధిలోని కొంత సొమ్మును అపహరించాడనికూడ ఒక ఆరోపణ వుంది.

కమిషను విచారణకు వచ్చిన కొన్ని ఆరోపణ లివి.

(1) ప్రభుత్వం నుండి వత్తిడితెచ్చి బక్షి కొడుకుబక్షిఖీర్ అహమద్ తెహరాన్-మెర్సిడేస్ బెంజ్ మోటారు బస్సు సరఫరాకు ఏజెన్సీ సంపాదించడం.

(2) ఈ బక్షిఖీర్ అహమ్మద్‌కు లాభాలు చేకూర్చేందుకై రాష్ట్ర రవాణాశాఖ వుండ మెర్సిడెస్ బస్సులను కొనడం.

ఈ బస్సును తయారు చేసే కంపెనీ, బక్షిఖీర్‌ను తమ ఏజెంటుగా నియమించినందుకు ప్రతిఫలంగా మెర్సిడెస్‌బెంజ్ బస్సును మాత్రమే కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడ.

3. ఈ బస్సును సప్లయి చేయక ముందే, వీటికోసమని బక్షి ఖీర్ అహమ్మద్‌కు ప్రభుత్వం 33 లక్షల రూపాయలు చెల్లించడం

4. ఇదే, ఇలాంటి ఇతర బేరసారాల ద్వారాను బక్షిఖీర్‌కు 20 లక్షల రూపాయలు లాభం చేకూర్చుట.

5. బక్షి అబ్దుల్ రషీద్ భార్య శ్రీమతి రజాబేగంకు స్టాండర్డ్ నాక్యూమ్ ఆయిల్ కంపెనీ నుండి పెట్రోల్ సంపుల ఏజెన్సీ సంపాదించి పెట్టడం - ఇందుకు ప్రభుత్వం నుండి కంపెనీపై ఒత్తిడి తేవడం.

6. శ్రీమతి రజాబేగంకే ఎస్సో కంపెనీల సరఫరుల రవాణా కంట్రాక్టుసంపాదించి పెట్టడం. అందుకు ఏటా 75 వేల రూపాయలకు అకౌంట్రాక్టును అమ్మివేయడం.

7. నిబంధలకు వ్యతిరేకంగా శ్రీనగర్‌లోని నెహ్రూహోటల్‌ను 20 ఏళ్ళకు బక్షి గులాం మహమ్మద్ కూతురికి కౌలుకిస్తుండడం.

8. రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా శాఖ బక్షి కొడుకుకు, కూతురుకు లక్ష రూపాయలు ముట్టజెప్పుచేందుకు తగిన పేరసారాలు ఏర్పాటు చేయడం.

9. బక్షిఖీర్ అహ్మద్ వద్దగల ప్రయాణీకుల బస్సులు ప్రభుత్వం తీసుకొని అందుకు ప్రతిగా ఆయన వ్యాపారానికి కావలసిన పెట్రోల్ రవాణా బస్సులను ఇచ్చి వేయడం.

10. ఇతర కంపెనీల నుండి లాభదాయకమైన పెండ్లు వచ్చినా, వాటిని కాదని ఇండియన్ ఆయిల్ కంపెనీ కంట్రాక్టు బక్షిఖీర్ అహమ్మద్‌కు ఇస్తుండడం.

(11) కాశ్మీర్‌లోవున్న పైన్యానికి మామూలుగా పాలు సరఫరాచేసే ఒక జమ్మూ కంపెనీ నగల కంట్రాక్టు రద్దుచేయించి, బక్షి గులాం మహమ్మద్ సోదరులు బక్షి అబ్దుల్ మాజీద్‌కు ఆ కంట్రాక్టు ఇస్తుండడం.

ఈ ఆరోపణలు కాక, బక్షిగులాంమహ్మద్ బంధువులకు పారెస్టు కంట్రాక్టులు సంపాదించి పెట్టి, అనేకసందర్భాలలో కంట్రాక్టర్లు ప్రభుత్వానికి చెల్లించవలసిన లక్షలాదిరూపాయలు రెమిషన్ ఇచ్చిన ఉదంతాలనుకూడ ఇందులో పేర్కొన్నారు.

కాశ్మీర్‌లోని బారామిలా అనే పవిత్ర క్షేత్రాలయానికి చెందిన డబ్బును బక్షి స్వాహా చేసిన ఘటనలు కూడ ఉన్నాయి ఈ ఆలయానికి షేక్ అబ్దుల్లా బావమరిది ఒక కానుక బహూకరించగా, ఆ కానుక రోడ్డు రవాణా శాఖకు అమ్మారు, ఆ డబ్బు (15 వేలు) బక్షి గులాంమహమ్మద్ స్వయంగా తీసుకొన్నారు. దాన్ని ఆ మసీదు చెక్కులకు జమకట్టలేదు. అహమ్మద్ షోరా అనే ఆయన్ను బెదిరించి ఆయన తన భూములను బక్షిగులాం మహమ్మద్ సోదరులైన అబ్దుల్, కలబక్షి కుమారుడు బక్షిఖీర్‌కు అమ్మేలా చేశారు.

బక్షి అల్లుడు మీర్ నజీబుల్లా శ్రీనగర్‌లో డిప్యూటీ కమిషనర్‌గా వున్నప్పుడు, చుట్టుపట్ల గ్రామాలలోని అనేకమందిరైతులు తమభూములను బక్షికొడుకుకు, భార్యకు, ఇతరులకు బక్షిపన్ని హత ఐందుపుంకు చొప్పున అమ్మేలా ఒత్తిడి చేసి, ఆ భూములను వారిపేర నమోదుచేశారు.

కైరాన్ కొడుకుఅరెస్టు

అమృతసర్, జనవరి 29

పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్ సింగ్ కైరాన్ చిన్న కొడుకు గురీందర్ సింగ్ కైరాన్‌ను నేడు అత్యవసర నరుకుల చట్టం క్రింద పోలీసులు అరెస్టు చేశారు.

బీహార్ ముఖ్యమంత్రిపై ఆరోపణలకు ఆధారాలులేవట

న్యూఢిల్లీ, జనవరి 30

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కె. వి. సాహేపై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు లేవని కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయానికివచ్చినట్లు నేడొక అధికార ప్రకటన వెలువడింది.

పాక్ పాత్రికేయుని హత్యకు నిరసనగా సమ్మె

జర్నలిస్టుల యూనియన్ నిర్ణయం

లాహోర్, జనవరి 29

సుప్రసిద్ధ పాత్రికేయుడు, పాకిస్తాన్ ప్రెస్ అసోసియేషన్ వార్తాసంస్థ మేనేజరు జనాబ్ అమీర్ జురేషిని లాహోర్‌లో నిన్న రాత్రి ఒక అజ్ఞాతవ్యక్తి పిస్తోలుతో కాల్చిన దినందున నిరసనగా ఆదివారంనాడు సమ్మె చేయనున్నట్లు, నంజాబ్ జర్నలిస్టుల యూనియన్ నేడిక్కడ నిర్ణయించింది.

అదే సంఘటనలో పత్రిక పాకిస్తాన్ టైమ్స్ పత్రికకు చెందిన ఇద్దరు సభ్యులలిద్దరు అబ్దుల్ బాత్రీ బలూచ్ ప్రమాదకరంగా గాయపడటం జరిగింది.

అమీర్ జురేషి హత్య నడిబజారులో జరిగింది.

ఏడెన్‌లో బ్రిటిష్ సినిమాహాలులో బాంబు పేలుడు

ఏడెన్, జనవరి 29

ఏడెన్‌లో బ్రిటిష్ సైనిక కేంద్రులోని సినిమాహాలులో బాంబుపేలి 18 మంది గాయపడ్డారని ఏడెన్ రేడియో ప్రకటించింది.

ఆ తరువాత నగరంలో ఒక ఏడెన్ పోలీసు అధికారిని ఎవరో కాల్చుట జరగగా అతను గాయపడ్డాడు.

బాంబుపేలుడు తరువాత కొంతమంది బ్రిటిష్ సైనికులు దగ్గరలోనే వున్న ఒక కాఫీ హోటలులోని అల్మారీలపై రాళ్ళతో దాడి చేశారు.

అరబ్ ప్రజలు బ్రిటిష్‌వారిపై "బార్బర్యాలు" జరుపుతున్నారు కాబట్టి, తమ కుటుంబాలతో కాపురమున్న బ్రిటిష్ సైనికులు ఇళ్ళ కిటికీలు, తలుపులు మూసుకొని వుండటం మంచిదని అధికారులు వారికి సలహాఇచ్చారట.

స్పెయిన్ రాజధానిలో విద్యార్థి ప్రదర్శనపై పోలీసు దాడి

మాడ్రిడ్, జనవరి 29

విద్యాశాఖ మంత్రిత్వశాఖ కార్యాలయం ముందు నేడు ప్రదర్శన జరిపిన 800 మంది విద్యార్థులపై పోలీసులు లాఠీలతో దాడి చేశారు.

స్పెయిన్‌లో ప్రభుత్వం అనుమతిస్తున్న విద్యార్థి యూనియన్ ఒకటే వుంది దాని ఎన్నికలు సైతం ప్రభుత్వపద్ధతిలో జరగనందుకు విద్యార్థులు నిరసన తెలియజేశారు.

ఇరుకు మొన్న ఇద్దరు విద్యార్థులను విశ్వవిద్యాలయాధికారులు సస్పెండు చేశారు. వీరి సస్పెండ్‌కు నిరసనగా నేడు ప్రదర్శనలు జరిగాయి.

విశాఖ ఏ. వి. యన్ కాలేజీలో సమ్మె

విశాఖపట్నం, జనవరి 30

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంగా నిన్నటినుండి ఇక్కడ ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రారంభించిన సమ్మె నేడు ఏ. వి. యన్ కళాశాలకు వ్యాపించింది.

హిందీని బలవంతంగా దుద్దవద్దు అనే నినాదాలతో విద్యార్థులంతా పట్టణంలో ఊరేగింపు జరిపారు.

విజయనగరంలో పలురోజులుగా నిరాహారదీక్ష

అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం

విజయనగరం, జనవరి 30

విజయనగరంలోని హిందుస్థాన్ జనరల్ ప్రొడ్యూస్ కంపెనీవారికి చెందిన జూట్ ట్వయిన్, రోప్ ఫ్యాక్టరీని డిసెంబరు 8 వతేదీన మూసివేశారు అప్పటినుండినుమూడు 450 మంది కార్మికులు నిరుద్యోగులుగా వుంటున్నారు. తిరిగి మిల్లును తెరిపించేందుకు చేసిన కృషి అంతా నిష్ఫలమైనందున వర్కర్సు యూనియన్ అధ్యక్షుడు శ్రీ అయాచితుల నారాయణమూర్తి గారు జనవరి 1 వ తేదీనుండి, పట్టకలెక్టర్ ఆఫీసు ముందు నిరాహారవ్రతం చేస్తున్నారు. కాని ఇంతవరకు అధికారులు కదలలేదు.

త్రిపురలోకి అక్రమంగా ప్రవేశించిన తూర్పు పాకిస్తాన్ సైనికులు నలుగురు భారతీయులను అపహరించుకు పోయారు.

భిలాయ్ అభివృద్ధికి శ్రీ సంజీవరెడ్డి ప్రశంస

న్యూఢిల్లీ, జనవరి 30

"బొకారో కర్మాగార నిర్మాణాన్ని ప్రారంభించడం భిలాయ్ కర్మాగారం గురించి భారత-సోవియట్ దేశాల మధ్య జరిగిన ఒప్పందం యొక్క దశమ వార్షికోత్సవాన్ని మనంగా జరిపించగలం." - అని సోవియట్ పత్రికా విలేకరి కలుసుకొన్నప్పుడు కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

ఉక్కు పరిశ్రమలో సోవియట్-ఇండియన్ సహకారం గురించి 'న్యూస్ అండ్ వ్యూస్' ప్రెస్ సోసియటీ యూనియను నేడొక ప్రత్యేక సంచికను వెలువరించింది. ఆ పత్రిక విలేకరి శ్రీ సంజీవ రెడ్డితో జరిపిన సంభాషణను పత్రికలో ప్రచురించారు.

సోవియట్ పత్రికా విలేకరితో మాట్లాడుతూ శ్రీ సంజీవరెడ్డి భిలాయ్ కర్మాగారంలో జరుగుతున్నపనీ, దాని విస్తరణ కార్యక్రమాలు తనకు బాగా సంతృప్తి కలిగించాయన్నారు.

"బొకారో కూడా అటంకాలు లేకుండా పని జరుగుతుందనే ఆశిస్తున్నాను". ఉక్కు పరిశ్రమలో భారత సోవియట్ యూనియన్ల మధ్య సహకారం ఎంతో దక్కగా జరుగుతున్నదని ఆయన అన్నారు.

1955 ఫిబ్రవరి 2 న భిలాయ్ ఒప్పందం మీద సంతకాలు జరిగాయి. ఈ దశాబ్దకాలంలో భిలాయ్‌లో జరిగినపనిఅసాధారణం. సోవియట్ నిపుణులు భారతీయ సాంకేతిక పుష్పోగులకు ఇచ్చిన శిక్షణకు ఫలితంగా భిలాయ్‌లో పని అంతగా భారతీయులే నిర్వహిస్తున్నారన్నారు.

సోవియట్ నిపుణుల శిక్షణ పొందిన భారతీయ ఇంజినీర్లు బొకారో నిర్మాణంలో ప్రధానపాత్ర వహించగలరని శ్రీరెడ్డి అన్నారు

"ఈ నేల సాంకేతిక శిక్షణ పొందిన భారతీయులకు చాలమంది వున్నారు, వారు రష్యన్ నిపుణుల ఆధ్వర్యంలో బొకారో నిర్మాణంలో పాల్గొంటారు."

'విమర్శ నర్మగర్భంగా ఉండాలి'

చలన చిత్ర నిర్మాతలకు శ్రీ చెరియన్ హితవు

బొంబాయి, జనవరి 29

సమాజంలో జరిగే అన్యాయాలు గురించీ అక్రమాల గురించీ చిత్రాలలో వ్యక్తమయ్యే విమర్శ నర్మగర్భంగా వుండాలి సమాజంలోని యే తరగతి వారినీ నొప్పించే విధంగా వుండరాదు, అంటూ మహారాష్ట్ర గవర్నర్ శ్రీ పి. వి చెరియన్ నేడిక్కడ బొంబాయి పిలిం వారోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

చిత్ర నిర్మాతలు తమ చిత్రాలు ప్రేక్షకులకు వినోదాత్మకంగా వుండేలా చూడటంతో బాటు, సామాజిక ప్రయోజనాన్ని గూడా సమన్వయ పరచాలి. అని ఆయన అన్నారు

ప్రపంచ చలన చిత్ర రంగంలో మన దేశానికి ప్రముఖమైన స్థానం వుంది. ఇలాంటి అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు మన చిత్రాల స్థాయిని పెంచడానికి వినియోగపడగలవు సాంకేతికంగా మన చిత్రాలు బాగానే వుంటున్నవి. అయితే వాటిలో కళాత్మకమైన విలువలు తగిన ప్రమాణంలో వుండటంలేదు అని శ్రీ చెరియన్ అన్నారు.

మహారాష్ట్ర పౌర సరఫరా శాఖల మంత్రి అతిథులకుస్వాగతంచెప్పారు. మన దేశంలోపిటా మూడు వందలకుపైగా చలనచిత్రాలు నిర్మించబడుతున్నాయి. ఇని యెంతో విజ్ఞానదాయంగా వుంటూ ప్రజాభిప్రాయాన్ని తీర్చిదిద్దుతున్నవని ఆయన చెప్పారు. ఉత్సవానికి 30 దేశాలనుండి చిత్ర నిర్మాతలు వచ్చారు.

కాంగోలో ఇజ్వెస్తియా విలేకరి అరెస్టు

లియోపాల్డ్‌విల్లే, జనవరి 29

సోవియట్ పత్రిక ఇజ్వెస్తియా విలేకరి కొలాయ్ బొబ్లోవ్‌ను నేడిక్కడ అరెస్టు చేశారు. కాంగో పోలీసు అధికారులు ఆయన్ను వెంటనే జైల్లో బంధించారు.

బోబ్లోవ్ అక్టోబరులో ఇక్కడికి తిరిగి వచ్చినప్పటినుండి సోవియట్ రాయబార కార్యాలయంలో వుంటున్నారు.

గత కొద్ది మాసాలుగా ఆయన కాంగోలోని పరిస్థితిపై ఇజ్వెస్తియాకు పంపిన వ్యాసాలు, వార్తలపై సోవియట్ ప్రభుత్వం అసంతృప్తి తెలియజేస్తూవుంది.

సభలు-సమావేశాలు

నెల్లూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం నెల్లూరులోని జిల్లాసమితి కార్యాలయంలో ఫిబ్రవరి 4 వ ఉదయం 9 గంటల నుండి జరుగుతుంది.

* * *

ఏలూరు తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం ఏలూరులో ఫిబ్రవరి నెల 1 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుంది. సమావేశమునకు జిల్లా సమితి కార్యదర్శి శ్రీ కనకయ్యగారు హాజరవుతారు.

పి. సి. పార్టీ

(1 వ పేజీ తరువాయి)

కాంగ్రెసును అధికారంనుండి దించివేయడమే నని శ్రీ రామనారాయణ్ తన విచేదికలో పేర్కొన్నారు.

కార్యదర్శి వివేదికపై జరిగిన చర్చలో అనేకమంది ప్రతినిధులు పాల్గొన్నారు. సోషలిస్టు ఉద్యమబలహీనతను కాపాడడం అత్యవసరమని వారంతా నొక్కి చెప్పారు.

మొత్తం రెండువేలమంది ప్రతినిధులలో 18 వందలమంది మహాసభలో పాల్గొనడానికై వారణాసి చేరుకొన్నారని యస్. యస్. పి. వర్గాలు తెలియజేశాయి.

బ్రిటన్ ఎన్నికల్లో లేబర్‌పార్టీ గెల్చినందుకు ఆ పార్టీని అభినందిస్తూ మహాసభప్రతినిధులు నేపాల్ మాజీప్రధాని శ్రీ బి. పి. కొయిరాలాను తక్షణమే విడుదల చేయాలని నేపాల్ ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం ఆమోదించారు.

బోర్నియో చుట్టూ ఇండోనేషియా సేనల సమీకరణ?

బరాన, జనవరి 30

బోర్నియోచుట్టూ పదిహేను లేక ఇరవై వేల ఇండోనేషియా సైనికులు సమీకృతమై వున్నట్లు ఆరోపిస్తూ భద్రతా సంఘానికి మలేషియా నేడొక లేఖ రాసింది.

రుమేనియా మంత్రి సూదర్ న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జనవరి 30

రుమేనియా అటవీశాఖ మంత్రి మిహైల్ సూదర్ బొంబాయినుండి యీ పాయంత్రం ఇక్కడకు చేరుకొన్నారు. కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి పానవాలాన్ ఆయనకు విమానాశ్రయంవద్ద స్వాగతమిచ్చారు. ఈయన 15 రోజులపాటు భారతదేశంలో వుంటారు. ఈయనతో యింకా ముగ్గురు నిపుణులుగూడా వున్నారు.

ఇండోనేషియాలోని తూర్పు జావా దీవిలో ప్రయాణికులతో నిండిన ఒక బస్సు ఒక లోయలో పడిపోవడంవల్ల అందులోనివి36మందీ మరణించారు

సరిహద్దుల సమస్యపై రాజకీయ వాస్తవికత

వలస వ్యవస్థనాటిసరిహద్దులకై పేచీ అనుచితమని ఆఫ్రికా విదేశాంగమంత్రి ప్రకటన

న్యూయార్క్, జనవరి 30

డాంయంగ్‌లో జరిగినమొదటి ఆఫ్రో-ఆసియన్ దేశాల మహాసభలో సోవియట్ యూనియన్, మలేషియాలు పాల్గొనడం విషయమై సమావేశ మన్నాహకదేశాల విదేశాంగమంత్రులు నిర్ణయిస్తారని నిన్న అల్జీరియా విదేశాంగ మంత్రి శ్రీ అబ్దుల్ అజీజ్ బౌతఫికా అన్నారు.

ఈ మాసం ఈ సమావేశం అల్జీరియాలో జరుగుతుంది.

జనాసంఖ్యకావిలేకరులందిన సమావేశంలో మాట్లాడుతూ మొదట మార్చి నెలలో ఈ సమావేశం జరిపేటందుకు నిర్ణయించి బదీ దపీ కాని సన్నాహాలు చేయడం పూర్తి కానందున వాయిదా వేయడమే. మే చివరి భాగంలో జరుపు జరుగుతుందనీ చెప్పారు.

"సమావేశానికిముందు విదేశాంగ మంత్రులు కలుసుకొని దానిలో ఎవరెవరు పాల్గొనాలో, సదాకార్యక్రమం ఏమిటో నిర్ణయిస్తారు."

"1955 లో బాండుంగ్‌లో చేసినట్లుగానే వారలో పాల్గొనున్న వారు తమలో తాము అంగీకరించగల విషయాలకే అధిక ప్రాముఖ్యం ఇస్తారని ఆశిస్తున్నాను."

సరిహద్దు సమస్యలూ తగాదాలూ గురించి మాట్లాడుతూ కైరోతటస్థ రాజ్యాలసదస్సు ఆఫ్రికా ఐక్యతా సంస్థా చేసిన నిర్ణయాలను గుర్తు చేశారు. వలస వ్యవస్థనాటున్న సరిహద్దులను తిరగతోడబోవడం సరికాదనీ, నిజపరిస్థితులూ ప్రాదేశిక పరిజ్ఞానమూతో చేయబడిన ఈ నిర్ణయాన్ని రెండోబాండుంగ్ శిఖరసభ కూడా పాటించగలదని ఆశిస్తున్నామనీ అన్నారు.

"సరిహద్దు సమస్యల విషయంలో ప్రచండ మంతటా అనుసరించదగిన పద్ధతి యిదే అంటూలేదు. ఏమంటే ఒక్కొక్కచోటనుండే సమస్యలు ఒక్కొక్క విధంగా వుంటాయి. అయితే ప్రాదేశిక పరిజ్ఞానమూ, రాజకీయ యాదార్థ్యమూ మ

రేడియో

మంగళవారం, ఫిబ్రవరి 2
శక 1886 ✱ మాఘ 13

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: వందేమాతరం; 6-30 సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6-40 అం. వా: 6-45 బొమ్మరాజు సీతారామదాసు కృతులు; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 చతురంగం; 7-30 రమేశ్ నడ్కర్ణి; 8-00 అం. వార్తలు; 8-15 ప్రాంతాలు; 8-30 వయోలిన్; 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-30 లలిత సంగీతం; 11-45 ఉన్నత పాఠశాలకు - హై. రిలే; 12-15 వార్తలు - వాళ్ళకు; 12-30 కార్మికుల కార్యక్రమం - హై. రిలే; 1-00 వసితావాణి, 1-30 గానసుధ; 1-40 హిం. వా: 1-50 తె. వా: 2-00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా. 6-15 వస్తుతాళం; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె. వా: 7-15 గ్రామస్థులకు; 7-30 పిల్లల సంగీతం; 7-45 హై. రిలే; 8-00 వయోలిన్; 8 30 ఉభయకుశలోపరి, 8-40 లలితసంగీతం; 8-55 వస్తుతాళం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-25 విరామ సంగీతం; 9-30 హై. రిలే; 10-00 ఎం. ఎస్. బాలసుబ్రహ్మణ్య శర్మ; 10-30 అం. వా: 10-35 ప్రసార సమాప్తి.-జనగణమన.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 వందేమాతరం; సుప్రభాతం, కార్యక్రమావరణ; 6-40 అం. వా: 6-45 భక్తిరంజని - పి. రిలే; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా: 7-15 సంకీర్తనం. 7-30 నాదస్వరం. 7-45 హంసధ్వని రాగ; 8-00 అం. వా: 8-15 పి. వలె; 8-30 పి. వలె. 9-00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-45 ఉన్నత పాఠశాలకు, 12.15 గీత్, భజన్; 12-30 కార్మికుల కార్యక్రమం; 1.00 పి. రిలే, 1-30 వాద్యగోష్ఠి; 1.40 హిం. వా: 1-50 తె. వా, 2-00 గీత్, భజన్, 2-10 ఉ. వా: 2-20 తబ్లావదన్; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా: 6-15 వస్తుతాళము; 6-20 హై. పి. వలె; 7-00 తె. వా: 7-15 హై.పి. వలె, 7-45 రేడియో వార్తావాహిని; 8-00 మీరు కోరిన పాటలు; 8-30 సుగమసంగీత్, 8-45 ఈమాసపుపాట; 8-50 విరామ సంగీతం, 8-55 వస్తుతాళం; 9-00 అం. వా: 9-15 తె. వా: 9-30 ఆంగ్లప్రసంగం; 10-00 బయాల్; 10-30 అం. వా. 10-35 ప్రసార సమాప్తి - జనగణమన.

కడప

285.5 మీ (1130 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సాయంత్రం 6-00 నుండి రాత్రి 9-30 వరకు

39.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాద్ మాతృకే)

ఉదయం: 6-30 హై.ఎ.వలె; 7-45 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై.)

8-00 హై. ఎ. వలె; 9-00 సమాప్తి;

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాతృకే)

మధ్యాహ్నం: 11-45 హై. ఎ. వలె; 2-10 వాసా పద్మనాభం; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 6-00 హై. ఎ. వలె; 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 జానపదగేయాలు; 7-45 హై. ఎ. వలె; 8-30 వాసా పద్మనాభం. 8-45 హై. ఎ. వలె; 9-15 అభిజ్ఞుల అభిప్రాయం; 9-30 హై. ఎ. వలె; 10-00 వాసా పద్మనాభం. 10-30 హై. ఎ. వలె; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా: 6-45 మ. ఎ. వలె, 7-00 తె. వా. 7-15 సంగీతమంజరి; 7-30 మ. ఎ. వలె, 8-00 అం. వా: 8-15 ప్రసార సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
41.90 మీ (7160 కిలోసై)

మధ్యాహ్నం: 12-00 కార్మికుల కార్యక్రమం. 12-30 మ. ఎ. వలె; 1-00 వి. ఎస్. గ్యాము రావు; 1-30 అం. వా: 1-40 గీత మంజరి. 1-50 తె. వా: 2-00 మధుర గీతం; 2-10 మ. ఎ. వలె; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా. 6-05 మ.ఎ.వలె; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ, తమిళం) 6-35 లక్ష్మీరాజగోపాలన్; 7-00 తె. వా: 7-15 క్లారినెట్, 7-30 తమిళ నాటిక, 7-45 తిరుచ్చివలె, 8-55 ప్రత్యుత్తరం; 9-00 అం. వా: 9-15 ఆంగ్లమున; 9-30 అంగ్లమున; 10-00 వంశీ మధురం, 10-30 అం. వా: 90-35 ప్రసార సమాప్తి - జనగణమన.

ఢిల్లీలో సోవియట్ చిత్రోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 29

సోవియట్ చలన చిత్రోత్సవానికి నేడిక్కడ కేంద్ర సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ఆర్. ఎమ్. హజర్నవిస్ ప్రారంభోత్సవం జరిపారు.

కళలు, విజ్ఞాన శాస్త్ర రంగాలలో సోవియట్ యూనియన్ గణనీయమైన పురోభివృద్ధిని సాధించిందని శ్రీ హజర్నవిస్ ఈసందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

భారతదేశ ఆర్థికాభివృద్ధికి సోవియట్ యూనియన్ చేస్తున్న అమూల్యమైన సహాయానికి ఆయన కృతజ్ఞత తెలిపారు. ఈ చిత్రోత్సవం ఒక వారంరోజులపాటు ఇక్కడ జరుగుతుంది.

ఇక్కడి రష్యా రాయభార కార్యాలయంలో సలహాదారుడయిన రొదియోనోవ్ ఈ ప్రారంభోత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ ఈ సోవియట్ చలన చిత్రోత్సవ వల్ల భారత రష్యాల మధ్య సాంస్కృతిక సంబంధాలు, స్నేహ సహకారాలు మరింతగా పెంపొందగలవని తమ ఆశాభావాన్ని వెలిబుచ్చారు. రష్యాలో భారత చలన చిత్రాలకు మంచి ప్రచారం వున్నదని తెలిపారు.

'భారతమాత సుపుత్రుడు' అనే పేరుతో చిత్రించిన జవహర్ లాల్ నెహ్రూ జీవిత చిత్రం అయిన ఒక డాక్యుమెంటరీ ఫిల్మును యీ సందర్భంలో యిక్కడ ప్రదర్శించారు. ఈ ఫిల్మ్‌లో ముఖ్యంగా భారత, రష్యాల మధ్య సహకారం పెంపొందటానికి నెహ్రూ చేసిన కృషినిగురించి చిత్రీకరించబడింది.

గిద్దలూరు తాలూకాలో కలరా ఉధృతం: అధికారుల అశ్రద్ధ

గిద్దలూరు, జనవరి 28

కర్నూలుజిల్లా గిద్దలూరు తాలూకాలో 4 మానముల నుండి ఎక్కడో ఏదో ఒక గ్రామమూరో కలరా ఉంటూనేవున్నది, ఆరోగ్యశాఖ ఎప్పుడూ పనిచేస్తూనే యున్నట్లుంది. కాని 16 వ తేదీనుండి తాలూకాలో ప్రమాద పరిస్థితులు ఏర్పడినవి, 10 రోజులలో 9 గ్రామాలలో 125 మందికి కలరా తగిలి, 48 మంది దానివలన తాలూకా ప్రజలలో భయాందోళన కలిగింది. కంభంలో వారం రోజులు ప్రజలు బయటికి రావడానికే భయపడ్డారు. 3 మాసముల క్రితం ఆరోగ్యశాఖవారు శంకుచుట్టూ గ్రామాలలో కలరా ఇంజక్షన్లు చేశారు. కాని ఇప్పుడు అదీలేదు.

16 వ తేదీ కంభంలో ప్రారంభి చిచుట్టూ 8 గ్రామాలకు వ్యాపించింది. కడపజిల్లా కలసపాడు గ్రామ-మండి మండ్లపాడు గ్రామం వ్యాపించింది, మందులు నంద్యాల్లో కర్నూల్లో లేవని తెలిసి, టెలిగ్రాముఇచ్చి ఆవేవి నుండి తెప్పించడం జరిగింది.

గ్రామాలవారీగా వ్యాధితగిలిన చనిపోయిన వారి సంఖ్యలు యిచ్చారు.

కంభం 62 - 25; రావిపాడు 15 - 5; కలగట్ల 14 - 5; కాగితాలగూడెం 16 - 5; హజరత్‌గూడెం గలిజేపుగుళ్ళ 4 - 2; జంగంగుంట్ల 2 - 1; లింగకోట 3—యిండ్లపాడు 9 - 5;

వ్యాధితగిలినవారు 125 మంది చనిపోయినవారు 48 మంది. (ఎ. పి.)

గుంటూరు పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం

గుంటూరు, జనవరి 30

గుంటూరుపట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం పట్టణవిద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ వెంకట్రావుగారి అధ్యక్షతన గుంటూరులో ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయంలో 30 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరిగింది, సమావేశానికి ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొల్లి నాగేశ్వరరావు హాజరయ్యారు. శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ, నవంబరులో జరిగిన విద్యార్థుల సమ్మె ప్రజలలో, ప్రభుత్వంలో సానుభూతి పొందిందన్నారు. కాబట్టి విద్యార్థులు ఎళ్ళవేళలా ఐక్యంగా వుండాలన్నారు.

హిందీని కేంద్ర ప్రభుత్వంజాతీయ భాషగా నిర్ణయించి నందుకు అభినందిస్తూ, దక్షిణాది భాషలకు, ప్రజలకు అన్యాయం జరక్కుండా కేంద్రం తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కోరారు.

భువన్ విద్యార్థి ఫెడరేషన్ కార్యక్రమ నిర్వహణార్థం ఆర్థిక సహాయంకోసం ఒక బెనిఫిట్ షో ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

'వాణిజ్య పంటల సాగు తగ్గించవద్దు'
గుజరాత్‌కు ఆహార మంత్రి సలహా

అహమ్మదాబాద్, జనవరి 29

వ్యాపార పంటలు పండిస్తున్న భూమును, ఆహార పంటలకు పరటాయించ వద్దని కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ రాష్ట్రప్రణాళికా సలహా సమితి సమావేశంలో మాట్లాడుతూ గుజరాత్ ప్రభుత్వానికి సలహా యిచ్చారు.

ఇలాంటి చర్యయేదైనా తలపెట్టే ముందు, మొత్తం దేశ పరిస్థితిని, అవసరాలనూ పరిగణించాలి. వ్యాపార పంటలను రద్దుచేసే బదులువున్న విస్తీర్ణంలో సాంద్ర వ్యవసాయం ద్వారా ఆహార పంటలను పెంపొందించాలి. దేశంమొత్తం పైన ఆహారోత్పత్తిని అధికం చేసేటందుకు సమన్వయీ కృతమైన పరిపాలనా యంత్రం వుండాలి. కేంద్రంలోనూ, రాష్ట్రాల్లోనూ గూడా వ్యవసాయాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు వుండాలి, జిల్లా మరియు గ్రామాలస్థాయిలో కూడాఇందుకుఅనుగుణమైన ఏర్పాట్లు వుండాలి. మూడవ ప్రణాళిక మిగతా వ్యవధిలో పరిపాలనా యంత్రాన్ని కట్టుదిట్టం చేయాలి. నాలుగో ప్రణాళికా పథకాలను పక్రమంగా అమలు జరపడానికి అది అవసరం అని ఆయన చెప్పారు.

ప్రపంచ శాంతి దినంగా జనవరి 30

సర్వోదయ మండలి ప్రతిపాదన

పాట్నా, జనవరి 30

జనవరి 30 వ తేదీని "ప్రపంచ శాంతి దినంగా శాంతి కాముక దేశాలన్నీ జరపాలని సర్వోదయ మండలి ప్రతిపాదించిందని, సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిక్కడ తెలిపారు.

ఈ విషయమై అన్నిదేశాల్లోనిశాంతి ఉద్యమ కార్యకర్తలతో సర్వోదయ మండలి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతున్నదన్నారు. కొన్ని దేశాలు అప్పుడే తమ సుముఖతను తెలిపాయన్నారు.

అమరవీరులకు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, జనవరి 31

స్వాతంత్ర్య పోరాటంలో అశువులు నర్పించిన అమర వీరులకు జాతి మొత్తం శ్రద్ధాంజలి ఘటించింది. దేశం మొత్తంమీద రెండు నిముషాలపాటు వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం వహించారు. ప్రభుత్వ భవనాలలో యితర ప్రభుత్వ ఆఫీసులలో పదకొండు గంటల తర్వాత కొద్దిసమయం పనిమానేసి మౌనం వహించారు.

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా యీ అమర వీరులకు సంస్మరణోత్సవాలు జరుపుకొంటున్నారు. ప్రార్థనా సమావేశాలు, ప్రభాతఫేరీలు, బహిరంగసభలు యేర్పాటు చేయబడ్డాయి ఈ రోజున "అస్పృశ్యత నిర్మూలన దినంగా పరిగణించి అస్పృశ్యత నివారణ సంఘం వారు ఈ వ్యాధి ఏ ఏలా నిర్మూలించాలో, ప్రజలకు తెలియచేయడానికి కొన్ని కార్యక్రమాలు తయారు చేశారు. రాంజర్ పూల్ వద్ద ప్రార్థన జరిగింది. ఈ ప్రార్థనలో భారత అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన మంత్రి పాల్గొన్నారు. భారత అధ్యక్షులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ శ్రీ గాంధీ సమాధిమీద పూలదండ వేసి వుంచారు.

విద్లా భవనంలోకూడా ప్రార్థనా సమావేశం జరిగింది. గాంధీజీ హత్య చేయబడ్డ స్థానంలో ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూగారు పుష్పాలను వుంచారు.

హైదరాబాద్‌లో

అమరవీరుల స్మృత్యర్థంగా హైదరాబాద్ నగరంలో వున్న ప్రభుత్వ ఆఫీసులు, విద్యా సంస్థలు యితర ఫ్యాక్టరీలలో పదకొండు గంటలు కొవ్వొత్తులతో పని విరిచివేసి అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

కలకత్తాలో

కలకత్తానగరంలో వివిధ ప్రదేశాలలో గాంధీ విగ్రహాలకిపూలదండలువేసి పూరేగింపులు జరిపారు. ఇక్కడకు 10 మైళ్ళ దూరంలో వున్న బారక్‌పూర్ వద్ద గాంధీఘాట్ వద్ద జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ప్రసంగించారు. గవర్నరు, యితర కాంగ్రెస్ కమిటీల తరపున పూలమాలలు అక్కడ వుంచారు. మహాజాతిసౌదనవద్ద వన్నెంతుమంది అమరవీరుల చిత్రాలను ఆవిష్కరించారు. సర్వోదయ నాయకులు యీ రోజును "శాంతి దినంగా" ప్రమంద కుష్ఠురోధక రోజుగా పరిగణించారు.

అమృతసర్‌లో

దారిద్రక ప్రధానమైన జలియన్‌వాలా బాగ్‌లో పాల్గొన్న వీరులస్మృతి చిహ్నంగా నిర్మించబడ్డ సమాధిదగ్గర యీరోజు వుదయం అమరవీరులకు ప్రజలు శ్రద్ధాంజలి ఘటించారు.

భారత ప్రభుత్వంతో నేపాల్ విదేశాంగ మంత్రి చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 29

భారత ప్రభుత్వంతోనూ, నాయకులతోనూ తాను జరిపిన సంభాషణలు తనకెంతో సంతృప్తిని కలిగించాయని నేపాల్ విదేశాంగమంత్రి శ్రీ కీర్తినిధి బిస్ట్ నేడిక్కడ అన్నారు. భారత నేపాల్ దేశాల మధ్య పరస్పర సహాయం ఉభయదేశాలను మరింత సన్నిహితం చేయగలదని అన్నారు.

భారత-నేపాల్ సద్భావ సమితి ఏర్పాటు చేసిన సన్మాన సభలో శ్రీ బిస్ట్ ప్రసంగించారు. భౌగోళికంగాను, సాంస్కృతికంగాను, మత రీత్యాకూడా ఉభయదేశాలకుగల సాన్నిహిత్యాన్ని సభలో ప్రసంగించిన పలువురు నొక్కిచెప్పారు.

బిస్టరాకవల్ల నేపాల్ - భారత సంబంధాలు మరింత బలపడగలవని ఢిల్లీమేయరు శ్రీ బాబా ఛత్తర్‌సింగ్ అన్నారు.

భారత విద్యాశాఖ ఉపమంత్రి శ్రీమతి టి. పొందరమ్ రామచంద్రన్ ప్రసంగిస్తూ, నేపాల్ భారత దేశాలు రాజకీయంగా వేరువేరు దేశాలయినప్పటికీ, ఉభయదేశాల ప్రజలూఉభయుల సంస్కృతి, జీవిత విధానాలూ ఒకటే నన్నారు. నేపాల్‌చరిత్ర లేకుండా భారత దేశ చరిత్ర అసమగ్రంగా ఉంటుందన్నారు.

భారతదేశం విదేశీయుల పాలనకు లోనైనప్పుడు కూడ, నేపాల్ స్వతంత్రంగా మనగలిగినందుకు, అది విదేశీయుల పెత్తనానికి ఎన్నడూ తల ఒగ్గనందుకు భారతీయులెంతో గర్వపడుతున్నారని అన్నారు.

అధికారభాష విషయంలో కేంద్రం వైఖరి

న్యూఢిల్లీ, జనవరి 30

అధికార భాష విషయంలో తన విధానాన్ని మద్రాసు ప్రజలకు వివరించి దానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని ప్రధాని శాస్త్రి నేడు ప్రకటించారు.

హిందీని అధికారభాష చేయటంవల్ల తాము ఎదుర్కొనే ఇబ్బందులను గురించి మద్రాసు రాష్ట్ర విద్యార్థులు చెప్పే విషయాలను వినడానికి శాస్త్రివర్యులు సుముఖతను వ్యక్తం చేయడాన్ని సమర్థించారు.

అర్మహనన కార్యక్రమాన్ని నిరసించినందుకు డి. యమ్. కె నాయకులను అభినందించారు.

హిందీ యేతర ప్రజలపై హిందీని బలవంతంగా దుడ్డుకర్రనే అరోపణ యిధార్థం కాదని శాస్త్రి చెప్పారు.

హిందీ అధికార భాషగా గుర్తించడంవల్ల కొత్తగా వచ్చే ప్రమాదం ఏదీ లేదని, ఇంగ్లీషు కూడా హిందీ సరసన రెండవ భాషగా ఉంటుందనీ, మద్రాసులో ఇంగ్లీషును స్వేచ్ఛగా వాడుకొనవచ్చునని అన్నారు.

తమిళ భాషకు ఎటువంటి నష్టం జరగదని హామీ ఇచ్చారు.

పుదుచ్చేరిలో విద్యార్థుల ప్రదర్శన

పుదుచ్చేరి, జనవరి 30

చిదంబరం కాలేజ్‌లో విద్యార్థి మరణంపట్ల సంతాప సూచకంగా పుదుచ్చేరిలోని టాగూర్ కళాశాల, మోతీలాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాల, కాల్వే కాలేజి హైస్కూలు విద్యార్థులు నేడు క్లాసులకు హాజరుకాకుండా ఊరేగింపులో పాల్గొన్నారు.

పుదుచ్చేరి నగరవీధులగుండా విద్యార్థుల ఊరేగింపు నిశ్శబ్దంగా సాగిపోయింది.

హిందీ వ్యతిరేకోద్యమంలో హింసాకాండకు గురైనవారికి సానుభూతిగా తంజావూరులోని ప్రభుత్వ అస్పత్రి హౌస్ సర్జన్లు నేడు సమ్మెచేశారు.

తంజావూరులోని ప్రభుత్వ పారిశ్రామిక పాఠశాలకు చెందిన 200 మంది విద్యార్థులు నేడు మౌనంగ్నఊరేగింపు జరిపారు.

మద్రాసులో 435 మంది విడుదల

మద్రాసు, జనవరి 31

హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో చెలరేగి విధ్వంసం విడిగా ప్రవర్తించిన కారణంగా అరెస్టు చేయబడిన సదు వ్యతిరేకుల నందరినీ విడుదల చేశామని పోలీసులు ప్రకటించారు.

నేడు 435 మందిని పోలీసులు విడుదల చేశారు.

హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంగా డి. యం. కె. నాయకులు, విద్యార్థులతో సహా మొత్తం 993గురు అరెస్టయ్యారు.

మద్రాసులో ప్రశాంత పరిస్థితి ఏర్పడిన దృష్ట్యా నిర్బంధంలోనికి తోసుకోబడిన వారి నందరినీ విడుదల చేస్తున్నామని పోలీసులు ప్రకటించారు.

నిర్దిష్టమైన అరోపణల పైనా అరెస్టు చేయబడిన వారినీ, డి. యం. కె. నాయకులను మినహాయిస్తే మిగతా వారి నందరినీ విడుదల చేశామని పోలీసు అధికారులు ప్రకటించారు.

పోలీసుల నిర్బంధంలో ఇప్పుడు విద్యార్థులెవ్వరూ లేరు.

అయితే నగరంలో ఇంకా 15 రోజులపాటు ఎట్టి సభలు, సమావేశాలు జరుగరాదనే నిషేధాజ్ఞలు ఇంకా అమలు జరుగు బడుతున్నాయి.

మద్రాసు కళాశాల విద్యార్థుల సమితి నేడొక తీర్మానం చేస్తూ తమ భవిష్యత్తుపై తమకు గల భయాందోళనవల్లనే తాము హిందీని వ్యతిరేకిస్తున్నామని తెల్పారు. తాము ఏ రాజకీయ పార్టీ ఇచ్చిన సలహాకోసూ ఈ ఉద్యమాన్ని సాగించలేదని వారుతెల్పారు. అన్ని పరీక్షలలోనూ ఇంగ్లీషు భాషనే ఉపయోగించాలని వారు తమతీర్మానంలో చెప్పారు

మదురైలో అరెస్టయిన విద్యార్థుల విడుదల

కోయంబత్తూరు నుండి స్వగృహాలకు వెళ్తున్న వందమంది విద్యార్థులను మదురై రైల్వే స్టేషన్‌లో నేడు పోలీసులు అరెస్టు చేశారు. ఈ విద్యార్థులు పోల్లాచి స్టేషన్ వద్దకు రైలు రాగానే హిందీ వ్యతిరేక నినాదాలిస్తూ, అక్కడ వున్న హిందీ బోర్డులను లాగి వేశారని పోలీసులు చెప్పారు.

మదురై సబ్‌మేజిస్ట్రేటు అరెస్టయిన విద్యార్థులను తమ గృహాలనుండి బయటకు పోకూడదనే బెయిలు షరతుపై విడుదల చేశారు.

కోయంబత్తూరు, తిరుచినాపల్లిలో విద్యార్థుల ప్రదర్శనలు జరిగినట్లు నేడిక్కడకు వార్తలు అందాయి.

మద్రాసు ముఖ్యమంత్రి ప్రకటన

హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంలో అరెస్టయిన విద్యార్థులను ఎట్టి షరతులు లేకుండా విడుదల చేయని పక్షంలో విద్యార్థుల సమ్మె విరవధికంగా సాగగలదని విద్యార్థి ప్రతినిధులుచేసిన ప్రకటనను మద్రాసు ముఖ్యమంత్రి దృష్టికి వ్యతికా విలేకరులు తీసికొని వచ్చారు, అందుకు ఆయన సమాధానం చెబుతూ విద్యార్థులు వారి చదువుల విషయంలో ఆసక్తిని ప్రదర్శి దకపోతే, విద్యా సంస్థలు నిరవధికంగా మూసివేయబడితే, నష్టపోయేది విద్యార్థులేనని అన్నారు.

విన్నతిన్నె వెల్లిలోప్పెవల్‌ట్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కాల్పులు జరుపగా గాయపడినవిద్యార్థి ప్రమాద వరివితినుండి బయటపడ్డాడని, నిన్న తిన్నెవెల్లిలో జరిగిన హిందీ వ్యతిరేక ప్రదర్శన మదురై నుండి వచ్చిన విద్యార్థుల ప్రేరేపణపై జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు.

తిరునల్వేలి, తదితర ప్రాంతాలలో 15 రోజులవరకు సభలు జరపటాన్ని నిషేధిస్తూ ఆజ్ఞలు జారీ చేయబడ్డాయి.

మద్రాసు ముఖ్యమంత్రి వద్దకు హౌస్ సర్జన్ల ప్రతినిధివర్గం

మద్రాసు, జనవరి 30

మద్రాసు జనరల్ ఆస్పత్రికి చెందిన హౌస్ సర్జన్ల ప్రతినిధివర్గం నేటి సాయంత్రం మద్రాసు ముఖ్యమంత్రిని కలుసుకొని హిందీ వ్యతిరేక ఉద్యమ సందర్భంగా అరెస్టయిన విద్యార్థులను విడుదల చేయాలని కోరారు. ముఖ్యంగా వైద్య విద్యార్థులను వారి విద్యా వ్యాసంగాలకు భంగం కల్గకుండా వుండేందుకు వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.

హౌస్ సర్జన్ల ప్రతినిధివర్గంతో సంభాషణలు జరిపిన అనంతరం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ నిర్బంధంలోనికి తీసుకోబడిన విద్యార్థులను విడుదల చేస్తామని తాము చెప్పినట్లు తెల్పారు. అయితే నిర్దిష్ట అరోపణపై అరెస్టుచేయబడిన విద్యార్థులను న్యాయదృష్టాల ననుసరించి విచారించవలసి వుంటుందని ఆయన తెల్పారు. విద్యార్థులపై చేయబడిన నేరారోపణలను తాను పరిశీలించగలనని ముఖ్యమంత్రి చెప్పారు.

నిష్పాక్షిక విచారణకు పచ్చయప్ప కళాశాల ప్రిన్సిపాల్ డిమాండ్

పచ్చయప్ప కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యస్. శంకరనారాయణసిన్హే నేడొక పత్రికా ప్రకటనచేస్తూ జనవరి 25, 26, 27 తేదీలలో కళాశాల ఆవరణలో జరిగిన పలు సంఘటనలపై నిష్పాక్షిక విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

రిపబ్లిక్‌దినాన మధ్యాహ్నం 12 గంటలకు పోలీసులు కళాశాల హాస్టల్‌లో ప్రవేశించి, హాస్టల్ ఆవరణలో తీవ్రంగా లాఠీచార్జీ జరిపి, విద్యార్థులను, అధ్యాపకులను, హాస్టల్‌డిప్యూటీ వార్డెన్‌ను గాయపరచారని ప్రిన్సిపాల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

జనవరి 27 వ తేదీన హాస్టల్‌లో అందరూ నిద్రిస్తున్న సమయంలో ఉదయం 4 గంటలకు హాస్టలుచుట్టూ కావలా కాస్తున్న పోలీసులు, ప్రిన్సిపాల్‌కుగాని, వార్డెన్‌కుగాని తెలియపరచకుండా ఇనుపగేటు తాళాన్ని పగుల గొట్టికళాశాల ఆవరణలో ప్రవేశించారని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసులు యీ విధంగా అనుచితంగా ప్రవర్తించటంపై న్యాయ విచారణ జరపాలని కళాశాల ప్రిన్సిపాల్ తన ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఎగుమతికి ముందు ఫిల్ముల తనిఖీకి సలహా సంఘాలు
కేంద్రప్రభుత్వం ఏర్పాటు

న్యూఢిల్లీ, జనవరి 30

భారతీయ చలనచిత్రాలను విదేశాలకు ఎగుమతిచేసే ముందు వాటిని తనిఖీ చేయడంకోసం కేంద్ర ప్రభుత్వం బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ నగరాల్లో వేరు వేరు సలహా సంఘాలను నియమించింది. ఇవి ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి పని ప్రారంభిస్తాయి.

ఎగుమతికోసం వచ్చిన ఫిల్ములు అశ్లీలమైనవో కావో అయా నగరాలల్లోని కన్వీనర్లు అధికారులకు సలహాఇవ్వడం వీటిపని. వీటిలో కన్వీనర్లు అధికారులూ, ఫిల్మువిభాగ ప్రతినిధులూ, కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు ప్రతినిధులూ సభ్యులుగా ఉంటారు

ఈ సలహా సంఘాల్లో ఏదో ఒక దాని అనుమతి లేనిదే ఏ ఫిల్ముపీ ఎగుమతి చేయడానికి వీలు ఉండదు.

అయితే, కేంద్ర ఫిల్మ్ సెన్సార్ బోర్డుసర్టిఫికేట్ పొంది, అదనంగా ఏమీ చేర్చకుండా ఉన్న ఫిల్ములకు, ఈ సలహా సంఘాలు వేరే తనిఖీ చేయవలసిన అవసరం ఏమీ ఉండదు.

9 కోట్ల సంవత్సరాల మొసలి అవశేషాలు

సైయ్యామీ, జనవరి 30

దక్షిణ సైబీరియా, అగాడన్ ప్రాంతంలో ఒక మొసలి అవశేషాలు బయట పడ్డాయి దీని తలం పరిశీలన చేయగా అది 8 కోట్ల సంవత్సరాలనాటిదని అని అంటున్నారు.

కామరాజ్ బెంగుళూరు పయనం

తిరువనంతపురం, జనవరి 31

కేరళ ఎన్నికలలో కాంగ్రెసుతరపున విలబెట్టవలసిన అభ్యర్థుల పట్టికను తయారు చేయడానికి గత మూడు రోజులుగా ఇక్కడ వున్న కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి శ్రీ సంజీవరెడ్డిలో కలిసి నేడిక్కడ నుండి విమానంలో బెంగుళూరు బయలుదేరి వెళ్ళారు.

శ్రీ కామరాజ్ రేపు ఎర్నాకులంకి తిరిగి వచ్చి ప్రధాని శాస్త్రిని కలుసుకొంటారు.

కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని కూలద్రోసినశక్తులతోనేపొత్తా?
పోటీపార్టీ ఎన్నికల ఎత్తుగడలపై శ్రీ రాజబహదూర్ గౌడ్ విమర్శ

హైదరాబాద్, జనవరి 30

కేరళలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని కూలద్రోసేందుకు తమ శక్తియుక్తులను వినియోగించిన వర్గాలతోనే ఎన్నికల పొత్తుకు పోటీ పార్టీ నేడు సిద్ధపడుతున్నదని, ఈ విషయాన్ని గమనించి తమ రాజకీయ ఎదానాలను మరొక్కసారి పరిశీలించుకోవలసిందిగా ఇల్లెందులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ రాజబహదూర్‌గౌడ్ అన్నారు.

ఖమ్మం జిల్లాలోని ఇల్లెందులో వర్ధంతి కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో జనవరి 28 న శ్రీ రాజబహదూర్ గౌడ్ ప్రసంగించారు.

కేరళ ఎన్నికలకు సంబంధించినంతవరకైనా తామెటి రాజకీయ ఎత్తుగడలను, పైబరిని, దోరణులను ప్రదర్శిస్తున్నారో ఒక్కసారి పరిశీలించుకో వలసిందిగా పోటీపార్టీ నాయకులకు, కార్యకర్తలకు శ్రీ గౌడ్ విజ్ఞప్తి చేశారు. కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూలద్రోయటానికి గతంలో నడుంగట్టిన శక్తులతోనే నేడు పొత్తు పెట్టుకోటానికి పోటీపార్టీ సిద్ధమౌతున్నదనే విషయాన్ని గమనించవలసినదిగా పోటీపార్టీ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

హిందీని ప్రవేశపెట్టటం అంచెలవారీగానూ అత్యధిక జాగ్రతతోనూ జరగాలని కమ్యూనిస్టుపార్టీ చేసిన హెచ్చరిక సత్యమైనదని, హిందీని అధికార భాషగాచేస్తూ ప్రభుత్వంచేసిన నిర్ణయంపట్ల తమిళనాడ్‌లో వ్యక్తమౌతున్న వ్యతిరేకత నిరూపిస్తున్నదని శ్రీ రాజబహదూర్ గౌడ్ అన్నారు.

కేంద్ర ప్రభుత్వోద్యోగాలను సంపాదించుటంలో హిందీ ప్రాంతాల వారితో తాము పోటీపడజాలమని హిందీయేతర ప్రాంతాల ప్రజలు భావించి ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు.

ఈ లక్ష్యంతో దేశసమైక్యతను పటిష్టం చేయవలసివుంది. చేర్పాటు చీలికలకిచ్చే ధోరణులనుఎదుర్కోవలసిందే. కాని అదే సమయంలో హిందీని ప్రవ